

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 21 ఫిబ్రవరి 2026 15 పేజీలు


# అధికారుల అత్యుత్సాహం సామాన్యుల పాలిట శాపం

- ఉన్న ఇల్లు లేనట్టుగా రికార్డులు
- అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం లేదంటూ కోర్టును ఆశ్రయించిన బాధితురాలు
- న్యాయం చేయాలని వేడుకోలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గ్రామపంచాయతీ అధికారుల అత్యుత్సాహం సామాన్య కుటుంబానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారుల చర్యల వల్ల తమ వారసత్వ ఇంటి హక్కులు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరతరాలుగా నివసిస్తున్న ఇంటిని రికార్డుల్లో లేనట్టుగా చూపించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, న్యాయం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ స్పష్టమైన స్పందన లభించలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది.

2లో





## ఏసీబీ వలలో చిక్కిన మంథని సబ్ రిజిస్టర్

- లంచం తీసుకుంటూ సబ్ రిజిస్ట్రార్ పట్టుబాటు
- ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ పట్టివేత

సూర్య మంథని

లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చెందిన సబ్ రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనలో ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ రషీద్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు.ఏసీబీ తెలిపిన వివరాల ప్రకారం, భూమి రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా వ్యవహరించేందుకు ఫిర్యాదుదారుడి నుంచి రూ.16,500 లంచం డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ ద్వారా స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంలో అధికారిక విధులను దుర్వినియోగం చేసి అనుచిత లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ పేర్కొంది.ఈ కేసులో మంథని సబ్ రిజిస్ట్రార్ రాజేందర్ (మిగతా 2లో)

## చిరుత కలకలం..

- హన్మక్కపల్లిలో లేగ దూడపై చిరుత దాడి
- రూరల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎస్ఐ వెంకట్రాజం

సూర్య, వేములవాడ (వివరాలు లోపలి పేజీల్లో)

## జీవన్ రెడ్డికి అస్వస్థత కిమ్స్‌కు తరలింపు

- పరామర్శించిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

సూర్య, జగిత్యాల ప్రతినిధి (వివరాలు లోపలి పేజీల్లో)

## పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందజేత

సూర్య, వేములవాడ (వివరాలు లోపలి పేజీల్లో)



## రేపే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాక

- కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజకు ఏర్పాట్లు
- హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన డీసీపీ నాగేంద్రచారి

సూర్య, గంభీరావుపేట 2లో

# 'ఖని'లో ఆస్తి కోసం రక్తపాతం

- సహోదరుడి కుటుంబంపై కత్తితో దాడి - ముగ్గురికి తీవ్ర గాయాలు
- నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

సూర్య-గోదావరిఖని:



పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఆస్తి వివాదం ఘర్షణకు దారి తీసి హత్యాయత్నంగా మారిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సహోదరుడి కుటుంబ సభ్యులను హత్య చేయాలనే ఉద్దేశంతో కత్తితో దాడి చేసిన నిందితుడిని గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు సాయంత్రం ఏసీపీ (మిగతా 2లో)





# అధికారుల అత్యుత్సాహం
# సామాన్యుల పాలిట శాపం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామంలో కరీంనగర్-జమ్మికుంట రహదారి వెడల్పు పనుల సందర్భంగా గ్రామంలోని పలు ఇళ్లు తొలగించినప్పటికీ, తాము నివసిస్తున్న ఇంటిని మాత్రం తొలగించలేదని సదరు బాధితురాలు చెబుతున్నారు. అయితే గ్రామపంచాయతీ రికార్డుల్లో తమ ఇంటి నంబర్‌ను డిస్మాంటిల్ చేసినట్లుగా నమోదు చేసి, ఇల్లు లేనట్టుగా చూపించారని ఆరోపిస్తున్నారు. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా, ఆధారాలు లేకుండానే ఈ నమోదు జరిగిందని ఆమె అంటున్నారు.తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన ఆస్తి హక్కులు ఒకే రికార్డు నమోదు ద్వారా ప్రశ్నార్థకంగా మారాయని పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల, జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పష్టమైన స్పందన రాలేదని తెలిపారు. దీంతో న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చినట్లు చెప్పారు.బాధితురాలు బుర్ర ఉమ తెలిపిన వివరాల ప్రకారం, అన్నారం గ్రామపంచాయితీ పరిధిలో ఇంటి నెంబర్ 6-94 గల ఇల్లు మరియు అనుబంధ స్థలం కలిపి సుమారు 655 చదరపు గజాల విస్తీర్ణంలో తమ అధీనంలో ఉంది. ఈ ఆస్తి 2022 నవంబర్ 2న ఆమె భర్త బుర్ర సతీష్ కుమార్ నుంచి ఆమె పేరుకు రిజిస్ట్రేషన్ అయినట్లు పేర్కొన్నారు. ఈ ఇల్లు తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిందని, గత మూడున్నర దశాబ్దాలుగా కుటుంబ సభ్యులు అక్కడే నివసిస్తున్నారని చెప్పారు. గ్రామపంచాయితీకి పన్నులు, విద్యుత్ బిల్లులు క్రమంగా చెల్లిస్తున్నట్లు వివరించారు. అయితే 2022 డిసెంబర్ 29న తమ ఇల్లు డిస్మాంటిల్ అయినట్లు రికార్డుల్లో నమోదు చేసి, ఇంటి నెంబర్ లేదని చూపిస్తూ, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా మూడో వ్యక్తికి ధృవీకరణ పత్రం జారీ చేశారని ఆమె ఆరోపించారు. ఈ చర్యపై గ్రామపంచాయితి కార్యదర్శి, మండల పంచాయితీ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి, జిల్లా కలెక్టర్‌కు పలు తేదీల్లో ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు.సమాచార హక్కు చట్టం ప్రకారం, తమ ఇల్లు ఎప్పుడు, ఎవరి ఆదేశాలతో డిస్మాంటిల్ చేశారో, డిస్మాంటిల్ చేసిన స్థలం ప్రస్తుత స్థితి ఏమిటో, ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్నట్లయితే పరిహారం చెల్లించారా లేదా వంటి వివరాలు అందించాలని ఆమె కోరుతున్నారు. అదేవిధంగా అన్నారం గ్రామపంచాయితి పరిధిలో ఇప్పటివరకు డిస్మాంటిల్ చేసిన ఇళ్ల సంఖ్య, వాటికి ఇచ్చిన నోటీసుల వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.తమ కుటుంబం ప్రస్తుతం అదే ఇంట్లో నివసిస్తోందని, రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలు సరిచేసి న్యాయం చేయాలని బుర్ర ఉమ అధికారులను కోరుతున్నారు.బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న అధికారులు పూర్తి పరిశీలన లేకుండా రికార్డులు మార్చడం వల్ల సామాన్యులకు నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తమ ఇంటిపై హక్కులను రక్షించాలని కోరుతున్నారు. ఈ అంశంపై అధికారులు స్పందించి, వాస్తవాలను స్పష్టంచేసి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



| District | Karimnagar | Mandal | Manakondur | Panchayat | Annaram |
|---|---|---|---|---|---|

**House Tax Assessment Details**

| | | | |
|---|---|---|---|
| Assessment No | 743 | PTIN (Property Tax Identification Number) | 320160100743 |
| Owner | Burra Uma | House No | 6 -94 |
| Father/Husband Name | Sathish Kumar | Building Usage | Residential |
| Exemption | Not Exempted | Dt. of Asmt. | 01/04/2016 |
| Status | Current Demand Paid | Court Case | No |
| Building Classification | Roof with Country/Mangolore Tiles | | |

**Current Demand Details**

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| 01/04/2025 | 31/03/2026 | 730.00 | 58.00 | 0.00 | 0.00 | 0.00 | 788.00 |

**Arrear Details**

| Period From | Period To | House Tax | Library Cess | Drainage Tax | Water Tax | Lighting Tax | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|---|---|
| No Arrear Records Found | | | | | | | |

Download Payment Receipt

**Collection Details**

| Period | Book No./Receipt No. | Dt. of Collection | Arrear Total | Current Total | Total Amount(Rs) |
|---|---|---|---|---|---|
| 01/04/2025 TO 31/03/2026 | 8212A01827 / 0 | 06/08/0025 | 0.00 | 788.00 | 788.00 |
| 01/04/2024 TO 31/03/2025 | 8212A01609 / 0 | 17/12/0024 | 0.00 | 751.00 | 751.00 |
| 01/04/2023 TO 31/03/2024 | 57 & 5623 / 5623 | 18/11/2023 | 0.00 | 715.00 | 715.00 |
| 01/04/2022 TO 31/03/2023 | 44 & 4391 / 4391 | 04/10/2022 | 0.00 | 680.00 | 680.00 |
| 01/04/2021 TO 31/03/2022 | 42 & 4126 / 4126 | 05/03/2022 | 0.00 | 648.00 | 648.00 |



## సర్వాయి పాపన్న ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



సామాన్య ప్రజల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం తర తరాలకు స్ఫూర్తి దాయకమమని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గంబీర్ పూర్ గ్రామంలో శుక్రవారం పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సామాజిక న్యాయం,దళితుల, బహుజనుల ,పేదల హక్కుల పరిరక్షణ చేసిన కృషిని మరవలేమని అన్నారు. సమాజంలో సమానత్వం, స్వాభిమాన భావన పెంపొందించ డంలో పాపన్న పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఆనాడు గోల్కొండ. కోట పై జెండా ఎ గరవేశారని, సమాజంలో రాచరిక పోకడల అణిచివేతకు గురవుతున్న వారికి అండగా నిలిచారని అన్నారు. నేటి తరం వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల కోసం కృషి చేస్తుందని అన్నారు.అనంతరం తాండ్రి యల గ్రామంలో ముప్పై లక్షలతో నిర్మిస్తున్న మూడు మహిళా సంఘాల భవనలకు శంకు స్థాపన నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తూ మహిళా శక్తిని బలోపేతం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, గౌడ కులస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## దూళికట్టలో పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- 83 మంది పేషెంట్లకు సేవలు**

**సూర్య - ఎలిగేడు**

దూళికట్ట గ్రామంలో శుక్రవారం పద్మపాణి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహిం చబడింది. ఈ శిబిరాన్ని సొసైటీ లింక్ వర్కర్ కవంపల్లి సంపత్ సమన్వయంతో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది.శిబిరంలో మొత్తం 83 మంది పేషెంట్లు పాల్గొని వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బిపి, షుగర్, జ్వరం, చర్మవ్యాధులు,సంబంధిత సమస్యలు తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ప్రతి రోగికి ప్రత్యేకంగా సలహాలు అందిస్తూ, ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాల్సిన విషయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార కొమురయ్య ,వైద్య శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డా. నిస్సి క్రిస్టియన, ఎం.ఎల్.హెచ్.పి డా. సింధూర, ఏఎన్ఎం లత, ల్యాబ్ టెక్నీషియన్ అల్తాఫ్, సూపర్వైజర్ లక్ష్మణ్, లింక్ వర్కర్స్ కాసర్ల దివ్య, కంపెల్లి నరేంద్ర, ఆశ వర్కర్స్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఏసీబీ వలలో చిక్కిన మంథని సబ్ రిజిస్టర్

(మొదటి పేజీ తరువాయి)

రషీద్ లను అరెస్ట్ చేసి నిందితులను కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరు పరుస్తున్నామని ఏసీబీ డీఎస్పీ మధు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసినట్లయితే ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపింది.

## రేపే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాక

**సూర్య గంభీరావుపేట**



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పర్యటించనున్నారు. కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంటుకు భూమి పూజ చేయనున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం లు బయో గ్యాస్ ప్లాంట్ కు భూమి పూజ చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే,పిసిసి నాయకులు కటకం మృత్యుంజయం తెలిపారు.మంత్రులు రాక కోసం ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని సిరిసిల్ల డీఎస్పీ కత్రోజ్ నాగేంద్ర చారి, ఎల్లారెడ్డి పేట సిఐ శ్రీనివాస్ గౌడ్, గంభీరావుపేట ఎస్ ఐ అనిల్ పరిశీలించారు.

## 'ఖని' లో ఆస్తి కోసం రక్తపాతం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి వివరాలు వెల్లడించారు. మార్కండేయ కాలనీలో నివసిస్తున్న గాడిచెర్ల రామ్ దూత్ (27) బీటెక్ చదివి ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు. కుటుంబ ఆస్తి తన తండ్రికే చెందాలని భావించి, బాబాయ్ కుటుంబ సభ్యులను హత్య చేయాలని ముందే పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకోసం గత సంవత్సరం అక్టోబర్ 5న అమెజాన్ ద్వారా కొబ్బరి కత్తి కొనుగోలు చేసి ఇంట్లో దాచుకున్నాడు. హత్యకు గల కారణాలను ఒక నోట్బుక్‌లో కూడా నమోదు చేసినట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో పిన్ని సుమిత్ర తలుపులు తీసి బయటకు వెళ్లిన సందర్భంలో, నిందితుడు పక్కింట్లోకి వెళ్లి నిద్రలో ఉన్న ప్రణయ్ (22) పై అతని వద్ద ఉన్న కత్తితో ఛాతీ, భుజాలు, మెడపై దాడి చేశాడు. ఈ దాడిని అడ్డుకునేందుకు కొమురమ్మ ప్రయత్నించగా ఆమె ముఖం, చెవి, చేతిపై గాయాలయ్యాయి. అనంతరం సుమిత్ర పై కూడా కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనలో గాయపడ్డ వారి అరుపులు విన్న స్థానికులు అక్కడికి చేరుకొని నిందితుడి పొద్దునుంచి కత్తిని లాక్కొన్నారు. దాడి సమయంలో రక్తం పడటంతో బట్టలు మార్చుకుని నిందితుడు పరారయ్యాడు. ఈ దాడిలో గాయపడిన వారిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తరువాత మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రణయ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. నిందితుడు గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వద్ద దాక్కొని బస్ స్టాండ్ వైపు వెళ్తున్నాడనే నమ్మదగిన సమాచారంతో ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తన బృందంతో కలిసి వెళ్లి అతన్ని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన కత్తి ఒక మొబైల్ ఫోన్, రక్తపు మరకలు ఉన్న బట్టలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో మార్కండేయ కాలనీలో ఉద్రిక్తత నెలకొంది.

## బాధిత కుటుంబాలను పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లబోయిన మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబాన్ని, అలాగే తంగళ్ళపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు నాగుల రాజు, సీనియర్ నాయకులు సిద్దంశెట్టి శ్రీనివాస్, శివతేజ రావు,కొమ్ము ఎల్లయ్య, గంగుల ప్రశాంత్, పొన్నం పర్శరాములు,గోపాల్ రావు,శ్రీరాముల బాబు,తదితరులు ఉన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 21 ఫిబ్రవరి 2026



# పేదల సొంతింటి కల నిజం చేయడమే లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ -లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందజేత

**సూర్య, వేములవాడ**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో 14, 19 వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్ కౌన్సిలర్లు తూము మధు, అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష శ్రీనివాస్, తోట రాజు, కొండా శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

## - రెండవసారి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జిందం కళా చక్రపాణి

## - వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దార్ల సందీప్



**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆమె రెండవసారి చైర్‌పర్సన్‌గా, దార్ల సందీప్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులతో సమన్వయం



చేసుకుంటూ సమిష్టిగా ముందుకు సాగుతామని వెల్లడించారు. గత అనుభవంతో రెండవసారి పగ్గాలు చేపట్టిన తాను, ప్రస్తుత పాలకవర్గం, రానున్న రోజుల్లో పట్టణ ముఖచిత్రాన్ని మార్చే దిశగా మరింత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో సిరిసిల్లను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు పోతామని వెల్లడించారు. రెండవసారి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను పలువురు ప్రముఖులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. మాజీ నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ బాషాతో పాటు పలువురు అధికారులు, వివిధ పార్టీల నాయకులు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైభవంగా మార్కండేయ దేవాలయ గర్భగుడి గడప ప్రతిష్టాపన

## - కృష్ణశిలతో సర్వాంగ సుందరంగా ఆలయ పునర్నిర్మాణం - హాజరైన పలువురు ప్రముఖులు, భక్తులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ వీధిలో పునర్నిర్మిస్తున్న శివ భక్త మార్కండేయ దేవాలయ గర్భగుడి గడప ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో కొలువై ఉన్న



పురాతన మార్కండేయ దేవాలయాన్ని తొలగించి, అదే స్థానంలో నూతన దేవాలయాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. రాబోయే వందల సంవత్సరాల పాటు చెక్కుచెదరకుండా నిలిచి ఉండేలా.. ఈ నూతన దేవాలయాన్ని పూర్తిగా కృష్ణశిలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణ పనుల్లో కీలక ఘట్టమైన గర్భగుడి గడపను శుక్రవారం ఉదయం పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిభావంతో ప్రతిష్టించారు. ఈ గడప ప్రతిష్టాపన మహోత్సవంలో స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, మాజీ అధ్యక్షులు కట్టేకోల లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ



సభ్యులు, పలువురు పద్మశాలి ప్రముఖులు, సంఘ కార్యవర్గ సభ్యులు, మరియు స్థానిక పట్టణ ప్రజలు విశేష సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచి పోతరాజు భారతి-నగేష్ భూమి పూజ చేశారు. అర్చకులు పవన్ శర్మ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరూ సహకరించడం అభినందనీయమన్నారు సాధ్యమైనంత తొందరగా ఆలయాన్ని నిర్మిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్డు భూమయ్య వైస్ చైర్మన్ కొత్త శ్రీనివాస రెడ్డి నాయకులు గుడిసె



రమేష్, బుర్ల మల్లేశం, వెంకటేశం, లచ్చిరెడ్డి, బత్తుల సురేష్, రాజిరెడ్డి మహేందర్ రెడ్డి, ముత్తయ్య, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంతో...
# అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కోనరావుపేట తంగళ్ళపల్లి మండలాల్లో పెద్దపులి సంచారం

## - ప్రజలకు అవగాహన కల్పించిన అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని

**సూర్య గంభీరావుపేట**



పెద్దపులి సంచారంతో అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని ఎస్.అంజలి తెలిపారు. శుక్రవారం గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోనరావుపేట తంగళ్ళపల్లి మండలాలలో పెద్దపులి సంచరిస్తుందని, తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపేట గ్రామంలో ఆవులపై పెద్దపులి దాడి చేసిందని అన్నారు. పెద్దమ్మ అటవీ ప్రాంతానికి పెద్దపులి వచ్చే అవకాశాలు ఉన్నాయని, అటవీ ప్రాంత పొలాల వద్ద ఆవులను గేదెలను గొర్రెలను ఉంచరాదని ఇంటి వద్దనే జాగ్రత్తగా ఉంచాలన్నారు. రైతులు పొలాల వద్దకు రాత్రి సమయంలో వెళ్లకూడదని, తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని సూచించారు. ఎక్కడైనా పెద్దపులి సంచరించిన ఆనవాళ్ళు కనిపించినచో వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

## - సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని 10 పరీక్షా కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రత, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని, కేంద్రాల వద్ద ఎవరూ గుమికూడరాదని స్పష్టం చేశారు. అలాగే పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రతి వర్గానికి సమానహక్కులు, న్యాయం అందించాలి

**సూర్య తంగళ్లపల్లి**

సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు, న్యాయం అందించాలని లోక్ అదాలత్ సభ్యుడు ఆడెపు వేణు అన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20న ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవంను జరుపుకుంటామని, సమానత్వం, సమగ్ర అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని ఆచరిస్తున్నామని తెలిపారు. పేదలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయం, విద్య, ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అనేది కేవలం చట్టపరమైన హక్కుల పరిమితిలో కాకుండా, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంలో కూడా ప్రతిఫలించాలని అన్నారు. ఈ సదస్సులో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ.జ్యోతి, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, కడగండ్ల తిరుపతి, అరుణ, రాజనీతి శాస్త్ర విభాగ అధ్యాపకురాలు నవ్యశ్రీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# బంజారా భవన్‌కు 10 కోట్ల రూపాయల విలువైన స్థలం

## - కోటి నలబై రెండు లక్షలతో బంజారా హాస్టల్ నిర్మాణం
## - సంత్ సేవాలాల్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నడి బొడ్డున బంజారా భవన్‌కు దాదాపు 10 కోట్ల రూపాయల విలువైన స్థలం కేటా యించడం జరిగిందనీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో బంజారా భవన్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి భోగ్ భండార్ ఉత్సవాల్లో ఎమ్మె ల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బంజారా సర్పంచులను ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాలు ప్రకృతి ఆరాధకులనీ, తాను రాజకీయాల్లోకి రాకముందు బంజారా గూడేలలో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.బంజారా నాయకులతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు.రాయికల్‌లో ఎంపీపీ జడ్పీటీసీలను గెలిపించుకుని రాజకీయంగా ప్రాధాన్యం కల్పించడం జరిగిందని అన్నారు.బంజారా హాస్టల్ కోసం 1 కోటి 42 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు.హాస్టల్ స్థలం విషయంలో ఎంతో మంది విమర్శించినా బంజారా బిడ్డల విద్య కోసం స్థలం విషయంలో అనేక మార్లు రెవెన్యూ అధికారులతో మాట్లాడడం జరిగింది అన్నారు. కోర్టు కేసు ఉన్నందు వల్ల బంజారా పోస్ట్ మెట్రిక్ హాస్టల్ స్థలం వివాదం ఉండడం వల్ల రెవెన్యూ అధికారులు వేరే చోట స్థలం కేటాయించడం కోసం చొరవ తీసుకోవాలని వేదిక మీద నుంచి ఆదేశించారు. మనస్ఫూర్తిగా బంజారా హాస్టల్ పూర్తి చేయటానికి కృషి చేస్తానని, బంజారా భవన్ భవనానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ప్రభుత్వంతో పాటు విద్యావంతులూ ఆర్థికంగా కొంత చొరవ తీసు కోవాలని భవనం పూర్తి చేయాలని తన వంతుగా వారం రోజుల్లో భవన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, డిపిఓ మదన్ మోహన్, డిడబ్లుఓ రాజ్ కుమార్,డిఈఓ రాము,వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా,కమిషనర్ స్పందన,ఎడిఈ జవహర్ నాయక్, కౌన్సిలర్లు ప్రశాంత్ రావు, అరవ లక్ష్మీ, మమత, రామ కృష్ణ రెడ్డి,కూతురు శేఖర్,జిల్లా బంజారా అధ్యక్షులు గోవింద రాజు, తిరుపతి నాయక్,నరేందర్ నాయక్, ఎంపీడీవో, ఎమ్మార్వోలు, బంజారా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని ప్రజలు అందరు తమ సాంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆలోచనలు, బోధనలు గిరిజన జాతులకు అపారమైన స్ఫూర్తినిచ్చాయని , వారి బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లను విస్మరించి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్నతమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవడానికి మంచి సంస్కృతులు, సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. వారి ఆలోచనలు, బోధనలు, గిరిజన జాతులకు, తెగలకు ఎంతో గొప్ప స్ఫూర్తిని అందించాయని అలాంటి మహనీయుల బాటలో సమాజంలో అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సాంప్రదాయ వేషధరణ ధరించి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ జయంతిని పురస్కరించుకొని చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, కళాకారుల పాటలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా అధికారులు, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్థానిక సంస్థల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, తర్వాతనే జడ్.పి.టి.సి., ఎం.పి. టి.సి. ఎన్నికలకు వెళ్ళాలి. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని బిసి సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం అదనపు కలెక్టర్ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల కంటే ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బిసిలకు 42% రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పిస్తామని చెప్పి, 42% రిజర్వేషన్లను కల్పించకుండానే సర్పంచ్ ఎన్నికలకు వెళ్ళినారు, మున్సిపల్ ఎన్నికలకు కూడా వెళ్ళినారు. బిసిలపైన మీకున్న ప్రేమ, మీ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గత సంవత్సరము నుండి అనేక మార్లు అనగా 120సార్లకు పై రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఉద్యమాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరాహార దీక్షలు, కుల సంఘ సమావేశాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహ దీక్షలు, ధర్మ దీక్షలు, న్యాయ పోరాట దీక్షలు, చివరికి రాష్ట్ర బంద్ కూడా జరుపడం జరిగింది. అయినా ప్రభుత్వం ఉద్యమాలకు స్పందించకుండా, ఉద్యమాలను గుర్తించకుండా బిసిలకు వెన్నుపోటు పొడిచి, ఇచ్చిన మాటను నిలబెట్టు కోకుండా ఎన్నికలకు వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,వెన్న మహేష్. రాపర్తి రవి బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం జగిత్యాల మండలాధ్యక్షుడు బందెల మల్లయ్య, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్లను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన మొదటి వార్డ్ కౌన్సిలర్ చెట్టే గంగాధర్, 7వార్డ్ కౌన్సిలర్ కోరు కంటి రాము,37 వార్డు కౌన్సిలర్ కొక్కు అనిత గంగాధర్‌లను జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు శుక్రవారం పట్టణ సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లకు శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఇటీవల జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోరు కంటి రాము, ఉపాధ్యక్షుడు ఏనుగుర్తి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తునికి సదాచారి, కోశాధికారి ఇల్లంతకుంట రమణాచారి, కార్యవర్గ సభ్యులు కోరుగంటి బీమ్ రాజ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కోరుకంటి చంద్రమౌళి, సత్యానా రాయణ చారి,రవి, కృష్ణ కుమార్, వేణుగోపాల్, నారాయణ, నాగసముద్రం అనంత రాములు, కొత్తపల్లి విశంబర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు తక్కల్లపల్లి విద్యార్థిని ఎంపిక

**సూర్య - కథలాపూర్**



సిఎం రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని తక్కల్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని కుర్మ కీర్తన ఎంపికైనట్లు శుక్రవారం పిఈటి రాజేష్ తెలిపారు. ఈ పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కీర్తనను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- మండల విద్యాధికారి రాఘవులు**

**సూర్య,రాయికల్**



విద్యాభివృద్ధికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు. మండలంలోని భూపతిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 50% ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎజెండా ప్రకారం నేర్చుకున్న అంశాలను, వారి వారి పాఠశాలలో అమలుపరిచి,విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, రిసోర్స్ పర్సన్స్ వేల్పుల గంగారాజం,ఎలిగేటి నరేష్, సిఆర్‌పి రాజేష్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## వధువుకు పట్టుచీర కానుక

**సూర్య మల్లాపూర్**

మండలంలోని వాల్గొండా తండాలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో తండా సర్పంచ్ ధరంసోత్ సురేంధర్ వధువుకు పట్టుచీరను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎలక్షన్‌లో ఇచ్చిన హామి మేరకు ప్రతీ ఆడబిడ్డకు పెళ్లి పట్టు చీరను కానుకగా అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానావత్ శ్రీనివాస్, వార్డు సభ్యురాలు గుగ్లావత్ కమల, నాయకులు రాజేష్, సతీష్, గణేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 21 ఫిబ్రవరి 2026 5


## యువత అగ్ని వీర్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### - 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి - జీఎం సుంకర మధుసూదన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆసక్తి గల యువతకు అగ్ని వీర్ పరీక్షల కోసం 90 రోజుల ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ అన్నారు. "అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం - 2026" పోస్టర్ ను జీఎం సుంకర మధుసూదన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో జిల్లాలో ఆసక్తి గల యువతకు అగ్ని యూపిహెచ్ఎస్ పరీక్షల సన్నద్ధం అయ్యేందుకు వీలుగా 90 రోజుల పాటు శారీరక, లిఖిత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని యువతకు సైన్యంలో చేరే అర్హత సాధించేందుకు "అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం - 2026" కార్యక్రమ ద్వారా అగ్నివీర్ అభ్యర్థులకు పూర్తి స్థాయి శారీరక లిఖిత పరీక్షల శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షల అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువత ఈ నెల 23వ తేదీ లోపు తమ పేర్లు ఉచిత శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోవాలని, ఈ నెల-25వ తేదీన దరఖాస్తు చేసుకున్న వారికి మెడికల్ పరీక్షలు నిర్వహించి (సెంటినరీ కాలనీ లోని రాణీ రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో) శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని,మార్చ్-01 వ తేదీ నుంచి మే 31 వరకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని, వారి వయస్సు 17.5 సంవత్సరాల నుంచి 22 సంవత్సరాల మధ్యలో ఉండాలని అన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్ అందించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత తేదీల్లో సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని, మరిన్ని వివరాలకు 95736 88952, 9949725997, 8106807784 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ కె.ప్రవీణ్ రెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎల్.మహిపాల్ రెడ్డి, ఐఎన్టీయూసీ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఉడుత శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌తో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లిన ఆయన, కలెక్టర్‌కు పూల మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష నూతన చైర్మన్‌కు అభినందనలు తెలిపి, శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం చైర్మన్ మల్లయ్య జిల్లా అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, వేణు గార్లను కూడా కలిసి పూల మొక్కలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో చైర్మన్ మాట్లాడుతూ.. పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అన్ని రకాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టి.పి.ఎస్ వినయ్, అకౌంటెంట్ నాగవేణి తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల-శ్రీకాళహస్తి క్షేత్రాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక పూజలు

### - రామగుండం ప్రజల సుఖశాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థనలు

**సూర్య-గోదావరిఖని**



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవారి దేవస్థానంలో స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి రామగుండం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శైవక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయంను సందర్శించారు. అక్కడ కూడా శ్రీకాళహస్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన గొర్రె అనిల్ అనే యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి గురువారం రాత్రి మృతి చెందాడు. అనిల్ ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ ఉంటాడు, ఇంకా వివాహం కాకపోవడంతో తల్లి, అన్నతో పాటు కలసి ఇంట్లో ఉంటున్నాడు. అనిల్ తనకున్న భూమిలో వ్యవసాయం చేస్తాడని, రోజు మాదిరిగానే పొలం పనులు ముగించుకొని ఇంటికి వచ్చి అన్నం తిని పడుకున్న అనిల్, రాత్రి 11:30 సమయంలో లేచి బాత్రూంకు అని వెల్తూ నిద్ర మత్తులో బాత్ రూమ్ దగ్గర కాలు జారి క్రింద వెల్లికలా పడి పడిపోయాడని, వెంటనే శబ్దం రావడంతో తల్లి బయటకు వచ్చి చూడగా కింద పడి అనిల్ కనిపించడంతో కొడుకు వద్దకు తల్లి పరిగెత్తుకుంటూ వెళ్లి లేపడానికి ప్రయత్నిస్తూ, ఇంట్లోనే నిద్రపోతున్న పెద్ద కుమారుడిని పిలిచి లేపి చూడగా శ్వాస రావడం లేదు మాట్లాడడం లేదు అని తల్లి ఏడవడంతో ఇంటి చుట్టు పక్కల వారైన జక్కుల మధు, తోట శ్రీనివాస్, జెట్టి లక్ష్మి, గిట్ల కిషన్ రెడ్డి మరికొందరు వచ్చినారు. వారంతా అనిల్‌ని పరిశీలించి చూస్తే తల, మెడ భాగంలో బలమైన గాయములై అక్కడికక్కడే చనిపోయినట్లు మృతుడి తల్లి తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్ కుమారుడు ప్రవీణ్ - అక్షయల వివాహ వేడుక శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పీటీసీ నాయిని జగన్మోహన్ రావు, మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అరెల్లి కిరణ్, పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్‌తోపాటు పలువురు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కూర మల్లా రెడ్డి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కూర మల్లా రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం విచ్చేసిన ఎమ్మెల్యేకు జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి నూతన చైర్మన్ శాలువ కప్పి పుష్ప గుచ్చం అందించి సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు శుభవార్త

**సూర్య ఓదెల**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు కొట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు మంచి రోజులు రాబోతున్నాయని సంబరాలకు ఉద్యమకారుల సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన

**సూర్య జూలపల్లి**



మండలంలోని బాలరాజుపల్లె గ్రామంలో మహిళ సమైక్య భవనానికి శుక్రవారం సర్పంచ్ కుంటూరి అంజమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటూరి అంజమ్మ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఈజీఎస్ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని,ఈ నూతన భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పావలా వడ్డీ రుణాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోరుకంటి హరికిషన్, మహిళా సమైక్య అధ్యక్షురాలు బండారి విజయ,వార్డు సభ్యులు నలిగేటి సతీష్,గసికంటి జనార్ధన్,రేశవేని శ్రీనివాస్, నాయకులు కుంటూరి లక్ష్మయ్య,తోట శంకర్,రేశవేని మల్లేశం,కోరుకంటి మల్లయ్య,గాజుల బాలయ్య,పంచాయతీ కార్యదర్శి విజయ్,అంగన్వాడీ టీచర్ కుంటూరి రజిత, శ్యామల,పెరుక సరిత,మహిళా సంఘ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న రత్నాపూర్ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**







రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు శుక్రవారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. కరీంనగర్ లోని వసుధ ఏసీ కన్వెన్షన్‌లో గోదావరిఖనికి చెందిన అపర్ణ మెడికల్ యజమాని నల్ల కరుణాకర్ రెడ్డి-ఉమారాణి కూతురు డా.మాన్యత రెడ్డి-డా.సాయి అఖిల్ రెడ్డి వివాహంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో రత్నాపూర్‌కు చెందిన ఏదుల్ల సదయ్య-స్వరూప కూతురు మనస్విని-రాకేష్ వివాహంలో సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రత్నాపూర్ గ్రామంలో బెజ్జల మల్లేష్-రాణి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పాల్గొని ఆశీర్వదించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్దార్ రవీందర్ సింగ్

## - ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రూ. 25,000 నగదును ఆడబిడ్డకు కట్నం అందజేత

**సూర్య, కరీంనగర్**

మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చిన ఘనత 58వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మరోసారి మాట నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచారు. కరీంనగర్ నగరంలోని 58వ డివిజను కు చెందిన మాడిశెట్టి రవీందర్–నిర్మల దంపతుల కుమార్తె అక్షిత వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్వయంగా హాజరైన సర్దార్ రవీందర్ సింగ్, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 25,000నగదును ఆడబిడ్డకు కట్నం కింద



అందజేశారు. కుటుంబ సభ్యులను అభినందిస్తూ, నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. నగర ప్రజలు తన మీద నమ్మకంతో వరుసగా ఆరు సార్లు కార్పొరేటర్‌గా గెలిపించారని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట తనకు బాధ్యతగా భావిస్తానని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన ధ్యేయమని తెలిపారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచి, అవసరమైన చోట సహాయం అందించడం ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యమని స్పష్టం చేశారు. స్థానికులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మరచిపోకుండా అమలు చేయడం అభినందనీయమని అన్నారు. వివాహ వేడుకలో పాల్గొన్న ప్రజలు, నాయకులు ఆయన సేవా తత్పరతను ప్రశంసించారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సామాజిక బాధ్యతల నిర్వర్తనలో ముందుండే నాయకుడిగా సర్దార్ రవీందర్ సింగ్ పేరు మరొకసారి ప్రతిష్టాత్మకంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల అక్రమాలపై కఠిన చర్యలు

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, శంకరపట్నం**

సిఎంఆర్ఎఫ్ చెక్కుల దుర్వినియోగంపై శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇతరుల పేరిట మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అక్రమంగా తమ ఖాతాల్లో జమ చేసుకుని డబ్బులు డ్రా చేసుకునే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 44 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను



ఆయన పంపిణీ చేశారు. 23వ విడత కింద మండలానికి మొత్తం రూ. 14. 22 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ఆర్థికంగా చేయూతనందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నదని అన్నారు. అయితే కొందరు చెక్కులను దారి మళ్లించి అక్రమాలకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇతరుల పేరిట జారీ చేసిన చెక్కులను తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పుడే జారీ అవుతున్న చెక్కులపై లబ్ధిదారుని పూర్తి పేరు, ఇంటిపేరు, బ్యాంకు ఖాతా సంఖ్య స్పష్టంగా నమోదు చేయబడుతున్నదని, దీంతో చెక్కులు దారి మళ్లినా ఇతరులు నగదు చేసుకునే



అవకాశం ఉండదన్నారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కృష్ణ ప్రసాద్, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# సమాచార హక్కు చట్టంతో ప్రయోజనం

**సూర్య, హుజురాబాద్**

ప్రజలకు ప్రభుత్వ, ఇతర సమాచారాలు తెలుసుకోవడానికి సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందని, దీనివల్ల ఎంతో ప్రయోజనం ఉందని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో ఆర్డీఓ కార్యాలయంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కాంపెయిన్ తెలంగాణలో భాగంగా ఆర్టీఐ క్యాలెండర్ సమాచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇలాంటి సమాచారం ప్రభుత్వం నుండి కావలసిన ఈ చట్టం ద్వారా ప్రజలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యాలయాల అధిపతులు క్యాలెండర్ ను పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్, హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ముసబ్



అహ్మద్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి, సివిల్ సర్జన్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, ఇరిగేషన్ డివిజన్ సూపరిండెంట్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ కాంపెయిన్ తెలంగాణ జిల్లా కన్వీనర్, గూడూరి స్వామి రెడ్డి, బిసి ఉద్యమ నాయకుడు గజవెల్లి మధుసూదన్, కాంగ్రెస్ పిసిసి మెంబర్, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి, తులసి లక్ష్మణ మూర్తి, కొన్నె సమ్మిరెడ్డి, యాల్ల రాజేశ్వర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ గార్డెన్ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రం పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పిఎస్ఆర్ గార్డెన్ నిర్మాణ పనులకు శుక్రవారం అత్యంత వైభవంగా భూమి పూజ నిర్వహించారు. పురోహితులు రవీందర్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వ హించి, కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గార్డెన్ నిర్వాహకులు పత్తి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా, అన్ని రకాల శుభకార్యాలకు వీలుగా సకల సదుపాయాలతో ఈ గార్డెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరలోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడల రమేష్, రిటైర్డ్ టీచర్ గంగాడి లింగారెడ్డి, రాజిరెడ్డి, ఆలయ చైర్మన్ పత్తి కొండల్ రెడ్డితో పాటు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాధర క్రికెట్ టీమ్ కు టీషర్ట్స్ స్పాన్సర్స్ చేసిన ఉప్పు ప్రశాంత్ కోల అనిల్ కుమార్

**సూర్య, గంగాధర**



గంగాధర మండల కేంద్రంలో గత పదిహేను రోజుల నుండి జరుగుతున్న ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో కొప్పు ప్రశాంత్ కోలా అనిల్ కుమార్ గంగాధర్ క్రికెట్ టీమ్‌కు టీ షర్టు స్పాన్సర్ చేశారు ఇందులో 80 జట్లు పాల్గొన్నాయి. రెండోవ రౌండ్ మ్యాచ్‌లు ప్రారంభం అయ్యాయి, టీషర్ట్ లు అందించినందుకు అసోసియేషన్ ద్వారా ప్రత్యేక ధన్యవాదములు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్, యువనాయకుడు, ఠాగూర్, వివేక్, ఉపేందర్, నరేష్, కరుణాకర్, హేమంత్, విష్ణు, విజయ్, శ్రీనువాస్, ప్రదీప్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మక్తపల్లిలో వాగేశ్వరి విద్యార్థుల సందడి

## - పాఠశాల పిల్లలకు పీపీటీ ప్రజెంటేషన్, అంగన్‌వాడీలకు సహాయం

**సూర్య, తిమ్మాపూర్**




తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మక్తపల్లిలో జరిగే ఎన్ఎస్ఎస్ శిబిరం నాలుగో రోజు కొనసాగింది. ఇందులో భాగంగా నల్లగొండ జడ్పీహెచ్ఎస్ బాలబాలికలకు వాలంటీర్లు వివిధ అంశాలపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అంగన్‌వాడీలో చిన్నారుల్లో అక్షరాస్యతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు వాలంటీర్లు స్లేట్లు, స్లేట్ పెన్సిళ్లను పంపిణీ చేశారు. అనంతరం చార్టెడ్ అకౌంటెంట్ మహేష్ "వినియోగదారుల హక్కుల చట్టం" పై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమాల్లో మక్తపల్లి సర్పంచ్ గాండ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెంట చంద్రయ్య, పంచాయతీ సెక్రటరీ వంశీ, కళాశాల ఎంబీఏ విభాగం అధ్యాపకుడు ఈ. హరి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్. సాయినాథ్ మరియు అధిక సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. గ్రామంలో వాలంటీర్లు చేస్తున్న సేవలను సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# మృతురాలు కుటుంబానికి ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొమురవెల్లి ఉదయలక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలిపారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉదయలక్ష్మి, కుటుంబ సభ్యులు విజయ్, రఘువీర్, సత్యనారాయణ, ప్రభాకర్, జయప్రకాష్, జగదీశ్వర్, విజయ్, వేణు, రవి, రాజ్ కుమార్, సొల్లు బాబు ఉన్నారు.

# బేతిగల్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బేతిగల్ సబ్ స్టేషన్ పరిధిలో ప్రతి నెల చేపట్టే సాధారణ విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ అధికారులు తెలిపారు. బేతిగల్, వల్భాపూర్ గ్రామాలలో మధ్యాహ్నం 3.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మత్తు పనుల దృష్ట్యా కరెంటు ఉండదని, కావున సంబంధిత గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి శాఖకు సహకరించవలసిందిగా అధికారులు కోరారు.

# అపర భద్రాద్రిలో మార్చి 26 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సూర్య, ఇల్లందకుంట**


శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము

ప్రెస్ నోట్

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 26 నుండి ఏప్రిల్ 7 వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని ఆలయ చైర్మన్ ఇంగిలి రామారావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్‌లు ప్రకటన ద్వారా తెలియజేశారు. వైట్ పెండ్యాల్స్, గ్రీన్ మ్యాట్స్, కూలర్లు, సౌండ్ ఫ్యాన్లు, చలువ పందిర్లు, క్యాలైన్లు వేయుట, లైటింగ్ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు, ఎల్ఈడి టీవీలతో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు, అన్నదానము, పెయింటింగ్‌లు రంగులు సున్నము వేయుట, పూజ కిరాణా సామాన్లు సప్లై కొరకు కొటేషన్లను కోరడమైనదని, ఆసక్తి గలవారు రూ. 500 చెల్లించి ఈ నెల 24 ఉదయం 11 గంటలలోపు లోయస్ట్ సీల్డ్ కొటేషన్లను కోరడమైనదని, అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు సీల్డ్ కొటేషన్లను విప్పి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

# ఈ నెల 28తో ముగియనున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్లు

**సూర్య, ఇల్లందకుంట**



ఫార్మర్ రిజిస్ట్రీ ఈ నెల ఫిబ్రవరి 28తో ముగిస్తుందని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున తప్పనిసరిగా ఫిబ్రవరి 28 లోపు రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవలెనని కోరుచున్నారు. రైతు రిజిస్ట్రేషన్ కొరకు మీ మండలం వ్యవసాయ విస్తరణ అధికారిని గాని లేదా అందుబాటులో ఉన్న మీ సేవ సెంటర్‌ల వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

# ప్రజల ఆదరణతోనే ప్రగతి సాధ్యం

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, తిమ్మాపూర్**



ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తే, నియోజకవర్గం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 57 మందికి రూ. 15.78 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను, 67 మందికి రూ. 67.08 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలా కాకుండా కాంగ్రెస్ హయాంలో సంక్షేమ ఫలాలు వేగంగా అందుతున్నాయని, చెక్కుల కోసం నిరీక్షించే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. జనహితమే లక్ష్యంగా సాగుతున్న పాలనపై ప్రజలు నమ్మకం ఉంచాలని కోరారు. అనంతరం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్‌లో నూతనంగా నిర్మించనున్న మహిళా స్వశక్తి సంఘ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నర్సింగాపూర్ సర్పంచ్ పెర్క రవీందర్, గసికంటి లక్ష్మారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గోగూరి నర్సింహారెడ్డి, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, గుంటి మల్లేశం, ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పోలు రాము, రమేశ్, వినోద్, మామిడి అనిల్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రవీందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది జ్యోతి, రమేశ్, అనిల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**సూర్య, కరీంనగర్**





కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బొమ్మకల్ గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి గ్రామానికి చెందిన కన్నం రమేష్ తన యజమాని బొమ్మ కిరణ్ ఆదేశాల మేరకు,దుర్శేడ్ గ్రామానికి చెందిన చేను రాజు తన యజమాని తుమ్మ అశోక్ ఆదేశాల మేరకు మానేరు నది నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రూరల్ పోలీసులు పట్టుకున్నారు, నిందితులపై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎలవెని అనిల్ అనునతడిని, పైన తెలుపబడిన వ్యక్తులను కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు హాజరు పరచి లక్ష రూపాయలకు పూచికత్తుపై బైండోవర్ చేయడం అయినది. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## ఆవోప తపో భవన్ భూమి పూజ కార్యక్రమం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణ ఆవోపా ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో అవోప తపోభవన్ పేరిట నిర్మించబోయే మూడంతస్తుల భవనానికి శుక్రవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (AVOPA) ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్యులకు ఉపయోగపడే విధంగా సహృదయ దాతల సహాయ సహకారంతో మూడంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు పట్టణ ఆవోప అధ్యక్షులు నలుమాసు సుదర్శనం తెలియజేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అవోప ముఖ్య సలహాదారు గంజి స్వరాజ బాబు, ఆర్యవైశ్య వాసవి వృద్ధాశ్రమ వ్యవస్థాపక చైర్మన్ తోట లక్ష్మణరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, రాష్ట్ర ఆవోప ఉపాధ్యక్షులు సామ నారాయణ, పివి రామకృష్ణ, ఆవోప భవన్ ట్రస్ట్ అధ్యక్షులు కట్టూరి సుధాకర్,66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, 57 వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్య- శ్రీనివాస్, పట్టణ అవోపా సలహాదారు ఉప్పుల రామేశం, జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ అవోప నిర్వహిస్తున్నటువంటి క్యాలెండర్ ఈవెంట్స్‌తో పాటు పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల పాలకవర్గాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలుమాసు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్, కోశాధికారి కట్టూరి చంద్రశేఖర్, అయిత యోగేంద్ర ప్రసాద్, పుల్లూరి రవీందర్, బివి ప్రవీణ్ కుమార్, ముస్త్యాల సతీష్ కుమార్, నలుమాసు శారద, నలుమాచు రాణి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ ఆవోప ఆధ్వర్యంలో వైశ్య కార్పోరేటర్లకు సన్మానం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ పట్టణ ఆవోపా అధ్యక్షులు నలమాసు సుదర్శనం ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ నుండి ఎన్నిక కాబడిన ఆర్య వైశ్య కార్పొరేటర్ వంగల పవన్‌ను, 57వ డివిజన్ నుండి ఎన్నిక కాబడిన మరో ఆర్యవైశ్య కార్పొరేటర్ కొలిపాక రమ్య శ్రీనివాసును పట్టణ ఆవోపా పాలకవర్గం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శేష వస్త్రం మరియు పూల మొక్కతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఎన్నిక కాబడిన కార్పొరేటర్లు మాట్లాడుతూ సమాజ సేవలో తామెప్పుడు ముందుంటామని, కరీంనగర్ పట్టణ ఆవోపా నిర్వహిస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్,కోశాధికారి కట్టూరి చంద్రశేఖర్,ముస్త్యాల సతీషకుమార్, అయిత యోగేంద్ర ప్రసాద్, పుల్లూరు రవీందర్, బీవీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సామాజిక సేవలో వృక్షశాస్త్ర విభాగం ముందంజ

**సూర్య, కరీంనగర్**



ఎస్ఆర్ఆర్ (SRR) కళాశాల ప్రాంగణంలో వృక్షశాస్త్ర మరియు క్రాప్ ప్రొడక్షన్ విభాగాల పర్యవేక్షణలో వివిధ రకాల ఆకుకూరలను విజయవంతంగా సాగు చేశారు. ఈ కార్యక్రమంలో పుదీనా, కొత్తిమీర, తోటకూర (Amaranthus), గోంగూర (Garden Sorrel), పాలకూర (Spinach), మెంతికూర (Fenugreek) వంటి పలు రకాల పోషకాహార ఆకుకూరలను పండించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హెచ్. రామకృష్ణ, టీజీసీజీటీపీ జనరల్ సెక్రటరీ డా. సురేందర్ రెడ్డి అభినందించారు. బోటనీ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యవసాయంపై అవగాహన పెంచడమే కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందిస్తుందని తెలిపారు.మైక్రోబయాలజీ విభాగాధిపతి డా.రౌతు రాధాకృష్ణన్‌ని కూడా ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డా.పడాల తిరుపతి, డా.ఎం.డి. థేర్ హుస్సేన్, కె.కళా జ్యోతి, డా.బుంగా తిరుపతి, ఎ.స్వరూపా రాణి, తాజుద్దిన్, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా రాము యాదవ్

**సూర్య, హుజురాబాద్**



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా హుజురాబాద్ మండలం బోర్నపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన రాము యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, రాష్ట్ర కమిటి ఈ నెల 18, 19, 20, తేదిల్లో నిజామాబాద్‌లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల్లో కేశబోయిన రాము యాదవ్‌ను ప్రకటించారు.ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తానని, కరీంనగర్ జిల్లాలో ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## డిప్యూటీ మేయర్ ఛాంబర్ తొలగించాలి

**- బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్**

**సూర్య, కరీంనగర్**



నగర పాలక సంస్థ కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌కు ఛాంబర్ కేటాయించటం నిబంధనకు విరుద్ధమని వెంటనే తొలగించాలని, డిప్యూటీ మేయర్‌కు ఛాంబర్ కేటాయిస్తే బిఆర్ఎస్ కార్పొరేటర్‌లు పది మంది గెలిచారని బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌కు ఛాంబర్ కేటాయించాలని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతి పత్రం సమర్పించారు.

## పదవీ బాధ్యతల స్వీకరణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ రీజియన్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పి. రవి కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతల స్వీకరణ అనంతరం వారు కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజుని, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డిని, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) పి.మల్లేశంని మర్యాదపూర్వకంగా కలిశారు. రవి కుమార్ ఆర్మూర్ డిపో మేనేజర్‌గా పనిచేస్తూ అకౌంట్స్ ఆఫసర్గా కరీంనగర్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రవి కుమార్‌కి అకౌంట్స్ ఆఫీసర్ కార్యాలయ సూపర్వైజర్లు కిరణ్, వేణుగోపాల్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

**- కలెక్టరేట్ వద్ద బీసీ సంఘాల ధర్నా**

**సూర్య, కరీంనగర్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం సరికాదని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్.కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.అరుణ్ కుమార్ పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను 42% బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయం కోసమేనని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నల్లగొని శ్రీనివాస్, ఉమామహేశ్వర్, లింగంపల్లి శ్రీనివాస్, అంజాద్, పయ్యావుల మహేష్, బెల్లం నరేందర్, గున్నాల కన్నాంబ, నరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వి. ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రంగయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రణవ్ వెంట మండల సీనియర్ నాయకుడు అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు మసాడి చొక్కా రావు, చిద్రాల దామోదర్, ఉప సర్పంచ్ మద్ది మహేష్, గ్రామ అధ్యక్షులు మద్ది అనిల్, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, భోగం వెంకటస్వామి, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## - సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామం సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. చొప్పదండి, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన 50 మంది సర్పంచులకు ఇక్కడ ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన



కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని, సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తద్వారా ప్రజా సౌకర్యాలపై మరింత శ్రద్ధ పెట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డికి అస్వస్థత కిమ్స్‌కు తరలింపు

## - పరామర్శించిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డి అస్వస్థకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స చేయించగా మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రులు హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆయన వర్గానికి కౌన్సిలర్ టికెట్ల కేటాయింపులోను, ఛైర్పర్సన్ ఎన్నిక విషయంలోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు ఆయన వర్గానికే ప్రాధాన్యత ఇవ్వడంతో కొంత ఇబ్బందికి గురయ్యారు. అయితే గురువారం జగిత్యాల నియోజకవర్గంలో వివిద కార్యక్రమాల్లో పాల్గొని ఇంటికి చేరుకున్నారు. ఉన్నటుండి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురికాగా వెంటనే సమీపంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన



డాక్టర్ మరింత మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా జీవన్ రెడ్డి చికిత్స పొందుతున్నారు. పరీక్షించిన డాక్టర్లు ఆయనకు బ్లడ్ తక్కువగా ఉందని, అలాగే ఒత్తిడి గురవుతున్నారని చెబుతూ చికిత్స అందిస్తున్నారని తెలిసింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆస్థి అని పేర్కొంటూ ఆయన నూరేళ్లు ఆరోగ్యాంగా ఉండాలని, మంచి వైద్యం అందేలా చూస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలి**

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆయన త్వరగా కోలుకుని ప్రజా జీవితంలో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు.

# పేదలకు సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం మామిడిపల్లి లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కటమయ్య కీట్లను(సేఫ్టీ మోకులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ,.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,సర్పంచ్ ల ఫోరమ్ కన్వీనర్ కుంటేల్లి నాగరాజు,సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ ప్రభాకర్,మాజీ ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,గొట్టే రుక్మిణి,అబ్బాసాని శంకర్ గౌడ్, అతికం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.





# సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయబోయే ప్రతి ఎగ్జిబిట్ గురించిన పూర్తి సమాచారం ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు మ్యూజియం ని సందర్శించి విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకుని వెళ్లేలా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఆర్డీవో కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్ధిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వారి వెంట జగిత్యాల రేవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, తహసీల్దార్ లు రామ్మోహన్, వరందన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుత కలకలం..

## - హన్మక్కపల్లిలో లేగ దూడపై చిరుత దాడి

## - రూరల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఐ వెంకట్రాజం

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండల పరిధిలో చిరుత సంచారం జరుగు తున్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తిం చారు. హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడపై చిరుత దాడి చేసి చంపినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రా జం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లకుం డా ఉండాలని, పొలం వద్ద పశువులను రాత్రి పూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలని, రాత్రి పూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. చిరుత సంచారం గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# అంతరంగాన్ని ఆవిష్కరించేది మాతృభాష

మన భాషలో మనం మాట్లాడుకోవడంలో ఉన్న సంతృప్తి,గౌరవం ఇంకే భాషలో మాట్లాడినా ఉండదు.కారణం మన భావాన్ని చెదరకుండా పది మందికి తెలియ జెప్పే బలం కేవలం మాతృభాషకు మాత్రమే ఉంటుంది. అలా తెలియజేయడం ద్వారా మన మానసిక స్థితిగతులతో పాటు మన తోటి వారి ఆలోచనా విధానాల విషయాలు కూడా మనం గ్రహించ గలుగుతాము.

ప్రస్తుతం ప్రతి మాతృభాషలో ఎంతో కొంత ఇతర భాషల చొరబాటు సహజమై పోయింది.దాని వల్ల మనం చెప్పేది ఎదుటి వారికి స్పష్టంగా అర్థం కాకపోవడంతో పాటు మనస్పర్థలు తలెత్తే అవకాశం ఉంది.చెప్పేది ఒకటైతే వాళ్ళు గ్రహించేది ఇంకోలా ఉంటుంది. అంతే కాదు మన భాషలోనే అసలు విషయాన్ని చెప్పడం ద్వారా మన అంతరంగంలో ఉన్న విషయం ఉన్నతంగా ఆవిష్కృతమౌతుంది.

అందుకే వీలైనంత వరకు మీ సందేశాలను..సందేహాలను సొంత భాషలోనే ప్రకటించండి.

ప్రస్తుతం పురోగతి చెందిన సాంకేతిక సాధనాల వల్ల మాతృభాషలో కాకుండా ఆంగ్లంలోనే సందేశాలను పంపడం సందేహాలను నివృత్తి చేసుకోవడం జరుగుతుంది.అది కేవలం సంబంధిత సాంకేతిక పరికరాల వెసులుబాటు వల్ల జరిగే ప్రక్రియ.కానీ ప్రజలు అదే అలవాటును వారి నడవడిలో, మాటతీరులో కొనసాగించడం జరుగుతుంది.ప్రత్యక్ష సంభాషణలో ఇతర భాషా పదాలను వాడకున్నా వచ్చే నష్టం ఉండదు కానీ ఒకరిని చూసి మరొకరు అదే తీరు కొనసాగించడం ద్వారా మాతృభాషలో. ఇతర భాషా వాడుక ఎక్కువౌతుంది.దాని వల్ల మాతృభాషలో తప్ప ఇతర భాష మాట్లాడలేని వారికి కొంత ఇబ్బంది ఎదురౌతుంది.

ఎంతో మంది కవులు, రచయితలు వారి అంతరంగాన్ని ఆవిష్కరించినప్పుడు ఎంతో ఆకర్షణీయంగా ఉండడానికి మూలం అది వారి మాతృభాషలో రచించడం వల్లే.వారిలోని భావాలను, అభిప్రాయాలను వివరించడం సునాయాసం అవుతుంది.ఒకవేళ అది అనువాదానికి నోచుకున్నప్పుడు ఎంతో బలమైన సాహిత్యం ఉంటే తప్ప ప్రజల్లోకి వెళ్ళలేక పోతుంది.



**ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా)**

**కొత్త అనిల్ కుమార్**

**అధ్యక్షులు తెలంగాణ రచయితల సంఘం**

# హన్మక్కపల్లిలో చిరుత పులి సంచారం కలకలం

**- ఆవుదూడపై చిరుత దాడి**

**- బాధిత రైతుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరామర్శ**

**- ప్రభుత్వ ఆర్థిక సహకారంకు హామీ**

**సూర్య, వేములవాడ**



హన్మక్కపల్లిలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన ఆవు దూడపై అర్ధరాత్రి వేళ చిరుత దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. అటవీ శాఖ రేంజ్ అధికారి ఖలీలుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకుని పాదముద్రల ఆధారంగా చిరుత పులి దాడి చేసినట్లు నిర్ధారించారు. పొలాలకు వెళ్ళే రైతులు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు దగ్గరగా పశువులను కట్టేయవద్దని, ఒంటరిగా పొలాలకు వెళ్ళవద్దని సూచించారు. చిరుత జాడ తెలిస్తే అటవీ శాఖాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

**- నష్టపరిహారం హామీ**

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు రైతును ఓదార్చి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నష్టపోయిన రైతుకు నష్ట పరిహారం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వేములవాడ పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు వార్తలు వినిపిస్తుండడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్‌కు లేదు...

**- నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి...**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్....**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని , తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక , పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శిం చారు. ఈ మేరకు శుక్రవారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించ లేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం , దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని , ఇది ఆయన సిగ్గుమాలి నతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని,భయపడ్డారన్నారు. . గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫీయాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు



మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వం లో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టు బడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపిం చు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవా ల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజా విశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

# ఆరోగ్య సంరక్షకుల కోసం హెపటైటిస్-బి వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

**సూర్య కరీంనగర్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో కలిసి మోతాజుఖానా పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సంరక్షకుల కోసం అడల్ట్ వ్యాక్సినేషన్ - హెపటైటిస్-బి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెపటైటిస్-బి వ్యాధి నుండి ఆరోగ్య సంరక్షకులను రక్షించడం, ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త కోసం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ అడల్ట్ వాక్సినేషన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతుందన్నారు. ఈ అడల్ట్ వాక్సినేషన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజిద,జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు, పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్, సూపర్వైజర్ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక పొత్తు

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొల కాని రాజు**

**సూర్య జమ్మికుంట**



మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు అనైతిక పొత్తు పెట్టుకున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు విమర్శించారు శుక్రవారం బిజెపి కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం పురస్కరించుకుని పట్టణంలో పెద్దసంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, స్వామి వివేకానంద, గాంధీ విగ్రహాలకు కౌన్సిలర్లు పూలమాల వేసి, స్మరించుకున్నారు.మూడోవ వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి-రాజు, 10వ వార్డు కౌన్సిలర్ తూర్పటి చందన-శంకర్, 20వ వార్డు కౌన్సిలర్ గుర్రం కావ్య-పరుశరాములు తో ప్రమాణస్వీకారం చేయించారు, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లను చైర్మన్, వైస్ చైర్మన్లు శాలువాలతో సన్మానించారు.ఈసందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లేకపోయినా ఆరెండు పార్టీలు అనైతిక పొత్తు తో ఒప్పందం చేసుకుని చైర్మన్ ను ఎన్నుకున్నారన్నారు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు చైర్మన్ ఎన్నిక కోసం బిజెపి కౌన్సిలర్లకు కోట్ల రూపాయల ఆశ చూపినా బిజెపి కౌన్సిలర్లు పార్టీ నిర్ణయం మేరకు అవినీతి పార్టీలకు మద్దతు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనలేదని తెలిపారు, ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో

# వెలుగులు నింపిన అశోక్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేత్రదానంతో ఇద్దరు అందుల జీవితంలో బింగి అశోక్ కుమార్ వెలుగులు నింపారని గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి అన్నారు. రామగిరి మండలం సెంటినరి కాలనీలోని టి2-693 లో నివసించే విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్ గురువారం రాత్రి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖం లో ఉండి కూడా నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి సహకారంతో ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా బింగి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉన్న భార్య బింగి రాజ కుమారి, కుమారులు బింగి శ్రావణ్ కుమార్, సంతోష్ కుమార్, తల్లి బింగి వెంకమ్మ, సోదరుడు బింగి మల్లేష్ ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్రదానం కు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నేత్రదానం కు సహకరించిన కుటుంబసభ్యులను సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి, గౌరవ సలహాదారులు నూక రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, జిల్లా అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, లయన్స్ క్లబ్-సెంటినరీ కాలనీ డైరెక్టర్ వెంకటరమణ రెడ్డి, అధ్యక్షులు మారుతి, సారయ్య, సమ్మయ్య తదితరులు అభినందించారు.

# మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**- దుద్దెనపల్లిలో మహిళా సంఘాల భవనానికి భూమి పూజ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్..**

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపిన మహిళా సంఘం సభ్యులు**

**సూర్య కరీంనగర్ /సైదాపూర్**



మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తెలిపారు.శు క్రవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో 20లక్షల రూపాయలతో నిర్మించనున్న రెండు మహిళా సంఘం భవనాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్,గ్రామ సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్ తో కలిసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందన్నారు.వీలైనంత త్వరగా భవనాలు పూర్తి చేసుకొని సమావేశాలు నిర్వహిం చుకోవాలని తెలిపారు.తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తమకు రెండు మహిళా సంఘం భవనాలను మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు,సహకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ కు,సర్పంచ్ ఉడిగే విజయ రాజశేఖర్ కు మహిళా సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.రైతులకు సరైన సమయంలో సాగునీరు అందించి రైతులకు అండగా నిలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సర్పంచ్ విజయ రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి,ఉపసర్పంచ్ కొమ్ముల రాజు,విజేత వివో అధ్యాక్షులు స్వప్న,కార్యదర్శి శ్రావణి, కోశాధికారి రమాదేవి, వివోఏ హైమవతి,జయం వివో అధ్యక్షులు మానస,కార్యదర్శి కల్యాణి, కోశాధికారి తిరుమల, వివోఏ సునీత,ఏపిఓ తిరుపతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉడిగే రాజశేఖర్,తాళ్లపల్లి చిన్న వెంకటేశం గౌడ్,వార్డు సభ్యులు దాగూర్ స్రవంతి,అనిల్,వేముల లత,కొండబత్తిని విజయలక్ష్మి,తాళ్లపల్లి ఇందిర, రాధారపు గణేష్,మెరుగు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ వై సునిల్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. అంతకు ముందు విద్యార్థులు దిలీప్ పై పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పదవ తరగతి వరకు తమ పాఠశాలలోనే చదివాడని గుర్తు చేశారు. తమ పాఠశాల విద్యార్థి అంచెలంచెలుగా ఎదిగి చైర్మన్ కావడం గర్వకారణంగా ఉందన్నారు. దిలీప్ కు చిన్ననాటి నుండి పాలిటిక్స్ మీద ఇంట్రెస్ట్ ఉండేదని, అనుకున్న విధంగానే జమ్మికుంటకు ప్రథమ పౌరుడు కావడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో రెండు బోర్ బావుల ప్రారంభం

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ గ్రామంలో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన రెండు బోర్ బావులను గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పూజలు నిర్వహించి ప్రారంభించారు. మోత్కులపల్లి అరె క్షత్రియ భవనం సమీపంలో ఒకటి, వడ్డెర కాలనీలో మరో బోర్ బావిని ఏర్పాటు చేశారు.ఎండాకాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల నుండి సుమారు రూ.5 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసినందుకు ఎంపీకి గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్. రాజు, వార్డు సభ్యురాలు కొరివి నాగమ్మ, కార్యదర్శి రాజేష్, పరశురాములు, సాయి తేజ, సొల్లు హరీష్, బూట్ల సంపత్, టెక్నికల్ అసిస్టెంట్ అనుమండ్ల యాదగిరి, ఆరె సంఘం అధ్యక్షుడు సింధు సత్తయ్య, సింధు తిరుపతి, డాక్టర్ వీరేశం, రమేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ–3 డివిజన్ లో పనిచేసే నర్సరీ కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకుడు ఉడుత శంకర్ అన్నారు. సెంటినరీ కాలనీలోని నర్సరీ కాంట్రా క్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఆగ్ర హం వ్యక్తం చేస్తూ నర్సరీ కార్మికులు శుక్రవారం నిరసనకు దిగారు. సింగ రేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది కార్మికులు తమ విధులను బహిష్కరించి నర్సరీ గేట్ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. నర్సరీ కార్మికులు మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కుటుంబ పోషణ కష్టంగా మారడంతో అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతోనే విధులు బహిష్కరించి నిరసనకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. యూనియన్ నాయకుడు ఉడుత శంకర్ మాట్లాడుతూ వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను సంస్థ అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా షిర్డి సాయిబాబా మందిర ఏకోనవింశత్ (19)వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం సెంటినరీకాలనీలోని శ్రీ కోదండ రామాలయం- శ్రీ షిర్డీ సాయిబాబా మందిరము లో ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు శ్రీ షిర్డి సాయిబాబా మందిర ఏకోనవింశత్ (19)వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగు తుందని ఆలయ చైర్మన్ వనం రాంచందర్ రావు తెలిపారు. 20వ తేదీన సాయంత్రం 07.00 గంటలకు రక్షాబంధనం, అగ్ని ప్రతిష్ట, 21వ తేదీన ఉదయం 09.00 గంటల నుంచి కలశస్థాపనం, నిత్యహవనము, సాయంత్రం 06.30 గంటలకు చందనోత్సవము(చావడి ఉత్సవం), 22వ తేదీన ఉదయం 05.00 గంటలకు నగర సంకీర్తన, 06.30 గంటలకు త్రయోదశ కలశ స్థాపనము(విశేష అభిషేకం), 08.30 గంటల నుంచి స్థాపిత దేవతల పూజ నిత్యహవనము, 11.30 గంటలకు పూర్ణాహుతి, మధ్యాహ్నం 12.00 గంటలకు మధ్యాహ్న హారతి, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 06.45 గంటల నుండి(అవబృదోత్సవము), పల్లకి సేవ, భజన, పవళింపు సేవ, సేజ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు.



## కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులకు ఘన సన్మానం

**సూర్య కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ దంపతులను వారి నివాసంలో మార్గదర్శి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు లవంగ సాగర్, కటుకం శంకర్, రామగిరి సత్తన్న, గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లవంగ సాగర్ మాట్లాడుతూ, కోరుట్ల పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్స రాలుగా అహర్నిశలు కృషి చేసిన నాయకురాలు తిరుమల వసంత గంగాధర్ అని కొనియాడారు. కోరుట్లను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పట్టణ యువజన సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన కృషి ప్రశంసనీయమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన తిరుమల వసంత గంగాధర్ గారిని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడానికి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావుకు, పట్టణ కౌన్సిలర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తీపి కబురు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆనాడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొ నీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తీపి కబురు అందించారు. తెలంగాణ ఉద్యమంలో తమ సర్వసమును ధారబోసి కేసుల పాలైన జైలు పాలైన ధర్నాలు రాస్తారోకాలు బైండోవర్ కేసులు పాలైన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తుందని ఈ నెలలోనే సబ్ కమిటీ వేయడం జరుగుతుందని వారు స్వయంగా ప్రకటించడం జరిగినది. ఉద్యమకారులకు శుభ పరిణామంగా భావిస్తూ ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున జగిత్యాల జిల్లా ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేచారు. ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు జవ్వాజి శంకర్ ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు ఉపాధ్యక్షులు,రాగుల రాజు, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ కుమార్ ఉన్నారు.



## ఘనంగా బద్ది పోచమ్మకు బోనాలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ బోనాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శివరాత్రి వేడుకలు ముగిసిన సందర్భంగా కుల సంఘాల నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుల చప్పుల్లతో ఊరేగింపుగా కుటుంబ సభ్యులతో బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం పక్కనున్న బద్ది పోచమ్మ వద్దకు వెళ్ళి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. బద్ది పోచమ్మ తల్లికి బోనాల సమర్పించడం వలన ప్రజలకు ఎలాంటి కీడులు జరగవనీ, వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉంటారని ఇక్కడి గ్రామస్తుల నమ్మకమని కుల సంఘాల నాయకులు తెలిపారు. ఇట్టి బోనాలను తిలకించడానికి గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు, ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షకుల కోసం హెపటైటిస్-బి వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

**సూర్య కరీంనగర్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో కలిసి మోతాజుఖానా పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సంరక్షకుల కోసం అడల్ట్ వ్యాక్సినేషన్ – హెపటైటిస్–బి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెపటైటిస్–బి వ్యాధి నుండి ఆరోగ్య సంరక్షకులను రక్షించడం, ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త కోసం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ అడల్ట్ వాక్సినేషన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు.

# వేములవాడ అభివృద్ధిలో కాంగ్రెస్ చేసిందేమీలేదు

## -ఆది శ్రీనివాస్ పాలనలో అభివృద్ధి జాప్యం - చెల్మెడపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

## - కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.రోడ్ల వెడల్పు విషయంలో నిర్వాసితులకు అన్యాయం చేశారని, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో గజానికి 30 వేయిలు ఇస్తే గుడి ముందు భూములు కోల్పోయిన వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆయిన గజానికి 30వేయిలు ఇవ్వకుండా 11వేయిలు,22వేయిలు,50వేయిలు ఇచ్చి ఓట్లు వేసిన వారికి ఈ ప్రభుత్వం అన్యాయం చేశారనీ మండిపడ్డారు.పట్టణ ఆభీవృద్ధి కానీ, పట్టణ ప్రజలకు కానీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు విషయం లేకుండా మాట్లాడరని ఆరోపణలు చేస్తే ఊరుకోమనీ హెచ్చరించారు. గతంలో చిరువ్యాపారుల తరుపునా దేవస్థానం మూసివేస్తే వారి ఆర్థికంగా నష్టపోతారనీ, వారి జీవన విధానం పోట్ట కోట్టోద్దనీ చెల్మెడ విజ్ఞప్తి చేశారనీ, అయినప్పటికీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఓంటెత్తు పోకడలకు వెళ్లి పట్టణ చిరువ్యాపారులకు నష్టం మిగిల్చారని పేర్కొన్నారు.శివరాత్రికి రాజన్న భక్తులకు దర్శనం కల్పిస్తానని గుడి తెరవకుండా రాజన్న భక్తులను మోసం చేసి వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించరని మండిపడ్డారు.రెండోవ బ్రిడ్జి 40శాతం



పూర్తైన నాడు ఆనేక సార్లు పరిశీలించి, అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్లన్నర పూర్తి అయినప్పటికీ పనులలో జాప్యం ఎందుకు జరుగుతుంధో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వివరణ ఇవ్వాలన్నారు.కేవలం వార్డుకు 5 చోప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రెండోవ విడత పేరుతో పట్టణఓట్లు దండుకున్నారనీ మండిపడ్డారు. పార్వతిపురం దగ్గర డబుల్ బెడ్రూంలు నాణ్యత లేవని విమర్శలు చేసి 144 మందికి స్లాబ్లు వేస్తే మీరు పూర్తి చేసి ఇస్తున్నారే తప్ప మీరు కోత్తగా కట్టింది ఏదిలేదనీ ఆన్నారు. పట్టణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమనీ, బీఆర్ఏస్ మొదలు పెట్టిన పనులు మీనీ పార్క్, విటిడిఏ ద్వారా మేము 5కోట్ల 50లక్షలు కేటాయించి తెలంగాణ చౌక్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ఇరువైపుల డ్రైనేజీలు పూర్తి చేస్తే డబుల్ బిట్ రోడ్డు ఇన్ని రోజులు ఎందుకు ఆగిందో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీ సామాజిక సమతుల్యత పాటించలేదని, దళితులకు 5గురు కౌన్సిలర్లు గెలిస్తే వైస్ చైర్మెన్ కు ఎందుకు అర్హులు కాలేదని విమర్శించా రు.గుడి చెరువులో మూరికినీరు కలవకుండా గతంలో 3కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తయినా ఇంకా 3కోట్ల 80లక్షలు తెచ్చామని కాగితాల వరకే మిగిలాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ బీఫాంపై గెలిచిన కౌన్సిలర్ మీకాంగ్రెస్ పార్టీలోకి ఎలా తీసుకుంటారని, సాక్షాత్తు శాసనం ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేగా, విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ ఇతర పార్టి ద్వారా ఎన్నికైన వ్యక్తికి వైస్ చైర్మన్ ఇచ్చి రాజ్యాంగాన్ని ఆపహస్యం చేశారని పేర్కొన్నారు. అభివృద్ధి అంశంపై దమ్ముంటే చర్చకు వచ్చి ప్రజలకు వివరించాలని, కానీ ఆబద్దాలతో కాలక్షేపం చేస్తే ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికి తెలుసనీ ఎద్దేవా చేశారుం కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైయ్యాయనీ, మున్సిపల్ చైర్మన్ పుల్కశీ రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారేనన్న విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోలి మహేష్,కందుల క్రాంతికుమార్, జోగిని శంకర్, గుడిసె సదానందం, వెంకట్ రెడ్డి,రేగుల రాజేశం, నిమ్మశెట్టి రాజు, సినియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాధకిషన్ రావు, రాంబాబు, గోస్కుల నర్సయ్య, మామీండ్ల కనకయ్య,చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారీ, ఉమర్, మీర్యాల సంతోష్, పోతు ఆనీల్, రఫీ, అల్లాడి శ్రీనివాస్, బోల్లం దేవరాజు, ఆసద్, రాజు, శివరాజ్, నాయకుల ,కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా యోగ శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహిళా యోగ శిక్షణా శిబిరము ముగింపు కార్యక్రమమును సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు.13 రోజుల మహిళ యోగ శిక్షణ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటలో గురు నిలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా యోగ సాధకులు సూక్ష్మ వ్యాయామాలు,ప్రాణ శక్తి నింపుకోవడానికి ప్రాణాయామ,శరీర అవయవాలు దృఢంగా ఉండడానికి ఆసనాలు,మనసు ఒత్తిడి తగ్గించడానికి ప్రశాంతతకు ధ్యానము,వ్యక్తిగతంగా ఇంటిలో సామాజికంగా ఎలా జీవించాలో జీవన విధానమును నేర్చుకున్నారు.ఈ సందర్భంగా 29వ వార్డు కౌన్సిలర్ శ్యామల శ్రీనివాస్,ఆచార్య ఉప్పల శ్రీనివాస్ ల చేతుల మీదుగా యోగ శిక్షకులకు సర్టిఫికెట్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో యోగ శిక్షకురాలు కమటం రామానుజమ్మ,ఇందిరాపార్క్ యోగ శిక్షకులు శ్రీకాంత్,రాధిక మేడం, రాష్ట్ర,జాతీయస్థాయి అథ్లెటి బేల,నిత్య యోగ సాధకులు రవీందర్,గడ్డం దేవన్న, గుర్రం దేవ దాస్,కలప లతలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కొప్పుల అజయ్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన కొప్పు ల అజయ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కొప్పుల అజయ్ నియమితులయ్యారు.ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశా రు. కొప్పుల అజయ్ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి గా నియమితులు కావడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గాలిపల్లి లో ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి టోర్నమెంట్

### - ఈ నెల 27నుండీ మార్చి 1వరకు

**సూర్య. ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో ఈ తరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపా రు. గ్రామీణ యువకులైవుండాలని, పోటిల్లో పాల్గొనే జట్లకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి గా నగదు రూ. 15వేలు,ధ్వితీయ బహుమతి రూ.10 వేలు, తృతీయ బహుమతి రూ. 75 వందలు,నాల్గవ స్థానం లో నిలిచిన జట్టుకు రూ.5 వేలు,తోపాటు నాలుగు స్థానాల జట్లకు ట్రోపీలను అంది ంచడం జరుగుతుందన్నారు. క్రీడాకారులందరు సమయపాలన పాటించి ఎంపైర్ నిర్ణయాన్ని గౌరవించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు,ఇట్టి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పకుండా స్వంత గ్రామానికి చెందిన వారై ఉండాలని ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు. క్రీడాకారులకు భోజన వసతి తో పాటు అన్ని సౌకర్యలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల జట్లు అధ్యక్షులు ఏస్ పి శ్రీనివాస్ గౌడ్ 9581518823, జడ్ పి హెచ్ ఏస్. (పీఈటీ)సాన బాబు -9440350422,కే. శ్రీనివాస్ యాదవ్(స్పోర్ట్స్ ఇంచార్జ)- 8186050 941నంబర్లకుసంప్రదించి నమోదు చేసుకోగలరని కోరారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ రాకేష్ గౌడ్ అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చిన్నారుల సౌకర్యార్థం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్ణీత సమయం లోగా నాణ్యతతో భవనాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొడ్రాయి వద్దే బస్సులు అగును, రింగ్ రోడ్డు వద్ద రిక్వెస్ట్ స్టాప్

### - కోదురుపాక సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్

**సూర్య బోయినపల్లి**



మండలంలోని కొదురుపాకలో ఎంతోకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్నా బొడ్రాయి వద్ద పెర్మనెంట్ బస్సు స్టాప్ కోసం అధికారులు చర్యలు చెప్పట్టారు. అందులో భాగంగా శుక్రవారం సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద తనిఖీలు చేపట్టారు. బొడ్రాయి వద్ద బస్సులు ఆపకుంటే సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ 906315 2130 కి కాల్ చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా కోదురుపాక సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ మాట్లాడుతూ బొడ్రాయి వద్ద ఇప్పటి నుండి పేర్మినెంట్ బస్సులు ఆపేందుకు చర్యలు తీసుకుంటున్న ఆర్టీసీ ఆదికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రింగురోడ్డు వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇతర గ్రామాల వారికోసం ఆటో స్టాండ్ కూడా బొడ్రాయి వద్ద ఏర్పాటుకీ సహకరిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలొ కత్తెరపాక సుధాకర్, సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ భాగ్యస్వామి విశ్లేషణాత్మక అంశంపై అవగాహన

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని వంతడుపుల గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామీణ బాగాస్వామీ విశ్లేషణాత్మక అంశం పై అవగాహన సదస్సును జగిత్యాలకు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు శుక్రవారం నిర్వహించారు. జగిత్యాల కు చెందిన బి ఎస్సీ అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిలు ఆర్.శ్రీజ, యు.శృతి, బి.హారిత, బి. స్వాతిక, ఎన్.శ్వేత, ఎస్. భవాని లు శిక్షణలో భాగంగా కరీంనగర్ టీ.ఆర్.వి.కె.ఆధ్వర్యంలో పలు అంశాలపై ప్రదర్శన చేశారు. అనంతరం గ్రామ సమస్యల గుర్తించు పరిష్కరంపై చర్చించారు. వ్యవసా యానికి సంబంధించిన సామాజిక వనరుల పటం, పైచార్ట్, కదలిక పటం, జనాభా పైచార్ట్, కాలక్రమరేఖ వాటిని గీసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య రవి, ఉప సర్పంచ్ గంగాచారి, ఏఈవో గంగభవాని,పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అలీ,రైతులు భూపతి రెడ్డి, చిమ్మరగొట్టు శ్రీనివాస్ రాజిరెడ్డి, సత్తిరెడ్డి, లక్ష్మ రెడ్డి, తిరుపతి రెడ్డి, వామన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**సూర్య వీర్నపల్లి**



బావుసింగ్ నాయక్ తండా గ్రామంలో సర్పంచ్ గుగు లోత్ రమేశ్ నాయక్ ఆధ్వ ర్యంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సద స్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఖాతా విశిష్టతను, బ్యాంకు అంది ంచే సేవలను ఆయన వివరిం చారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వాటి నుంచి ఎలా తప్పించుకోవా లనే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు కేడీసీసీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరాభ్యాసం, అన్నప్రాశన

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రాఘవపేట్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రాల్లో సర్పంచ్ తోట శ్రీని వాస్ ఆద్వర్యంలో చిన్నారులకు అక్షరా భ్యాసం, అన్నప్రాశన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. పిల్లల ఆరోగ్యక రమైన ఎదుగుదలకు వైద్య సిబ్బంది సలహ సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉపసర్పంచ్ మద్దెల నర్సయ్య, గ్రామపంచా యతి కార్యదర్శి మోహన్ నాయక్, ఎంఎల్ హెచ్ పి విక్రమ్, ఏఎన్ఎం జ్యోతి, అంగన్వాడీ టీచర్ సుజాత, వార్డ్ సభ్యులు జలపతి, సుశీల, హరిక, సాగర్, అమీన్, లక్ష్మయ్య, ఆశా కార్యకర్తలు అనూష, రేఖ, స్థానిక నాయకులు రవి యాదవ్, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల ముఠా అరెస్ట్

**- లావోస్ లో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడిన నలుగురు**

**- విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు**

**- నాలుగు సెల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**సూర్య జగిత్యాల**

సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ తండా కు చెందిన ఇస్లావత్ విజయేందర్ ఏ ఆంద్రూ, సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన మీసాల రాజశేఖర్, రంగ పేట వడ్డెర కాలనీ దండుగుల కళ్యాణ్ - రమేష్, ధర్మపురి కి చెందిన శ్యామ్ రావు రాజశేఖర్ లను అరెస్టు చేసినట్లు మరొక వ్యక్తి వైజాగ్ కు చెందిన రాజు లావోస్‌లో ఉన్నాడని ఎస్పీ తెలిపారు.నిందితుడు విజయేందర్ 2024 నవంబర్‌లో లావోస్ వెళ్లి అక్కడి సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌లో చేరాడు. ప్రతి వ్యక్తిని లావోస్ కు రప్పిస్తే ఒక్కొక్కరికి 13,000 యువాన్లు సుమారు 1.75 లక్షలు కమిషన్ ఇస్తామని చెప్పడంతో జగిత్యాల పరిసర ప్రాంతాల యువతను రిక్రూట్ చేయడం ప్రారంభించాడు. బ్యాంకాక్ కాల్ సెంటర్ ఉద్యోగం పేరుతో ఒక్కొక్కరి నుండి 75,000 నుండి 1,05,000 వరకు వసూలు చేసి, ముందుగా టూరిస్టు వీసాపై థాయిలాండ్ బ్యాంకాక్ కు రప్పించి, అక్కడి నుండి ఏజెంట్ల ద్వారా సరిహద్దు అక్రమంగా దాటి లావోస్ దేశంలోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతానికి తరలించేవారు. అక్కడ చైనా కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సైబర్ కాల్ సెంటర్లలో పని చేయమని బలవంతం చేసేవారు. అమెరికా ఇన్ఫ్లుయెన్సర్ల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, ముఖ్యంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు చేయించేవారు. పని చేయనని చెప్పిన వారికి పాస్‌పోర్టులు ఇవ్వకుండా రోజుల తరబడి బంధించి బెదిరింపులకు పాల్పడేవారనీ ఎస్పీ తెలిపారు. మోసపోయిన ఒక బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు విజయేందర్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయగా, ఫిబ్రవరి 17న శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేసి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో మిగతా ముగ్గురు నిందితుల వివరాలు వెలుగులోకి రావడంతో వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, కీలక పత్రాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.విదేశీ ఉద్యోగాలు, త్వరితగతిన వీసాలు కల్పిస్తామని చెప్పే అనుమానాస్పద ఏజెంట్లను నమ్మకూడదని, ఏ సంస్థ ద్వారా అయినా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు, ప్రభుత్వ గుర్తింపు వివరాలు తప్పనిసరిగా పరిశీ లించాలని ఎస్పీ సూచించారు.మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు ఉమాసాగర్, దినేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం నూతన మేయర్, డిప్యూటీ మేయర్

**సూర్య - ఎలిగేడు**



రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పారదర్శకంగా పాలన సాగిస్తూ, రామగుండం నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారుల విస్తరణ, కాలువల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య కూడా నగర ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి అడ్లూరి

**సూర్య ధర్మపురి**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురై సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ బుధవారం జగిత్యాల జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆరోగ్యము నిలకడగా ఉందని మంత్రి తెలిపారు.

## హనుమన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచి పోతరాజు భారతి-నగేష్ భూమి పూజ చేశారు. అర్చకులు పవన్ శర్మ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు.

## కరీంనగర్ కార్పొరేటర్ తాటి ప్రభావతికి సన్మానం

**సూర్య సెంటినరీ కాలనీ**



కరీంనగర్‌లోని 56వ డివిజన్ కార్పొరేటర్‌గా నూతనంగా ఎన్నికైన తాటి ప్రభావతిని మల్హార్ మండలం ఎల్లాపు సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

**- సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని 10 పరీక్షా కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రత, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆకాంక్ష**

**సూర్య జగిత్యాల**



అస్వస్థతకు గురై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ ప్రార్థించారు. జీవన్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలో గడపాలని ఆయన ఆకాంక్షించారు.

## అనారోగ్యంతో కాంట్రాక్ట్ డ్రైవర్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన నల్ల సంతోష్ (48) అనే కాంట్రాక్ట్ డ్రైవర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన ఆర్జీ-3 డివిజన్ లోని ఎస్ అండ్ పీసీ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల సంతోష్ అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వ దవాఖానాలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటుకు గురై పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. సంతోష్ మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సహోద్యోగులు ఆయన మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## 23వ తేదీ నుంచి 148 వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు

**- రత్నాపూర్ రైతు వేదికలో - ఎంపిడిఓ బద్రి శైలజరాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు 5 రోజుల పాటు వార్డ్ మెంబర్‌లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఎంపీఓ మోతే సమ్మిరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డిపిఓ వీరబుచ్చయ్య ఆదేశాలతో రత్నాపూర్ రైతు వేదికలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారంపేటలో 8 మంది వార్డు మెంబర్లు, బేగంపేటలో 12 మంది, బుధవారంపేటలో 8 మంది, కలవచర్లలో 12 మంది, లద్నాపూర్ లో 10 మంది, లొంకకేసారంలో 8 మంది, నాగేపల్లిలో 10 మంది, నవాబ్ పేటలో 8 మంది, పన్నూర్ లో 14 మంది, రత్నాపూర్ లో 12 మంది, రాజాపూర్ లో 8 మంది, జల్లారంలో 10 మంది, ముస్త్యాల లో 8 మంది, సుందిళ్ల లో 12 మంది, చందనాపూర్ లో 8 మంది వార్డ్ మెంబర్లతో కలుపుకుని మొత్తం 148 మంది వార్డు మెంబర్లు ఈ శిక్షణలో పాల్గొనాలని ఆమె కోరారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**

నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లబ్ధిదారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, గంధం మనోజ్, పుట్కపు చిన్న మహేష్, పల్లి గంగాధర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు గ్రామసభ నిర్వహణ...

**- ప్రతి ప్రశ్నకు సర్పంచ్ సమాధానం - మౌనంగా పంచాయితీ కార్యదర్శి - అసంతృప్తిలో ప్రజలు**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటి గ్రామసభ నిర్వహించడం జరిగింది.గ్రామసభల్లో ప్రజల సమస్యలకు అధికారులు సరైన సమాధానాలు ఇవ్వకపోవడం,వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల జరిగిన పలు అక్రమాలు, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వంటి విషయాలు గ్రామసభల్లో చర్చించిన ప్రధాన అంశాలు.

**నిర్లక్ష్యంపై నిలదీత...**

ఇందిరమ్మ స్థల కబ్జాలపై, అక్రమ కట్టడాలపై, గ్రామం లో సెట్ బ్యాక్ లేకుండా నూతనంగా నిర్మి స్తున్న ఇంటి కట్టడాలకు నోటీసులు ఇచ్చిన పట్టించుకో కుండా నిర్మాణా లు జరుగుతున్న వాటిపై గ్రామ సభలలో అధికారులు ప్రజల ప్రశ్నలకు సమా ధానం ఇవ్వలేక మౌనం వహించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతి సమస్యకు ఒకే సమాధానం వచ్చే గ్రామసభ! గ్రామసభలో ప్రజలు పలు సమస్యల పట్ల నూతన పాలక వర్గం,పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా పంచాయతీ కార్యదర్శి మౌనంగా వ్యవహ రించగా,దీనికి సమాధానంగా నూతన సర్పంచ్ వచ్చే గ్రామసభలో చూద్దాం అనే సమాధానం ఇవ్వడంతో ప్రజలు అసంతృప్తికి గురయ్యారు.

**సమస్యలకు కార్యదర్శి మౌనం...**

గ్రామంలో ఉన్నా సమస్యలను గ్రామస్తులు లేవనెత్తగా కార్యదర్శి మౌనం వహిస్తూ ఉండడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.ప్రతి ప్రశ్నకు సర్పంచే సమాధానం చెప్పడంతో ప్రజలు నిరాశకు గురై కొంతమంది మధ్యలోనే లేచి వెళ్లిపోయారు.సభ ప్రారంభం నుండి ముగింపు వరకు పంచాయతీ కార్యదర్శి ఒక్క మాట మాట్లాడకుండా మౌనంగా ఉండడంతో ప్రజలు నిరాశకు గురయ్యారు.గ్రామసభలో పంచాయతీ అధికారులు నోట్ చేసుకున్న విషయాలను అడగగా అది అధికారికంగా ఇవ్వలేమని సమాధానం ఇవ్వడం కొసమెరుపు.ప్రజలు తమ గోడును వెళ్లబోసుకుంటున్నా, అధికారులు స్పందించకుండా మౌనంగా ఉండటం, గ్రామసభల ఆశయం దెబ్బతింటుందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## పీడర్ ఛానల్ కాలువలను పరిశీలించిన ఏపీడి

**సూర్య తంగళ్లపల్లి**



మండలంలోని మండేపల్లి గ్రామంలో పిడర్ ఛానల్ కాలువల పుడికతీత పనులను, సామూహిక మరుగు దొడ్ల నిర్మాణాలను ఏపీడి నరసింహులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలువ లు కబ్జాలకు గురికాకుండా ప్రతి ఒక్క కాలువ పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని ఉన్న కాలువలను ఉపయోగం లోకి తీసుకురావడం వలన చెరువులోని నీరు కాలువల ద్వారా రైతులకు అందుబాటులోకి నీటి సదుపాయం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేపట్టడానికి పనులను గుర్తించాలన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గధగోని సాగర్, ఉపసర్పంచ్ యాస సందీప్, జడల ఆనంద్, సింగం శశి, కడారి రాం రెడ్డి, ధర్మారెడ్డి ప్రశాంత్, బాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ముదం ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్ రాజ నర్సు, సుష్మ, ఫీల్డ్అసిస్టెంట్ దేవయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సమాన హక్కులు, అవకాశాలతోనే సామాజిక న్యాయం

**-లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సిద్ధిస్తుందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయ వాది ఆడెపు వేణు స్పష్టం చేశారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవా న్ని పురస్కరించుకుని శుక్రవారం తంగళ్లపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల(మహిళా)లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పి.నీరజ ఆదేశాలు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి.లక్ష్మణాచారి సమన్వ యంతో జరిగిన ఈ సదస్సులో వేణు మాట్లాడుతూ, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయంతో పాటు విద్యా, ఉపాధి అవకా శాలు అందేలా చూడాలన్నారు. సామాజిక న్యాయం కేవలం చట్టాలకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ప్రతిఫ లించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఈ.జ్యోతి, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, కడగండ్ల తిరు పతి, అరుణ, అధ్యాపకురాలు నవ్యశ్రీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి

**- పెద్దలింగాపూర్ సర్పంచి గన్నేరం వసంత**

**సూర్య, ఇల్లంతకుంట.**



చిన్నారులకు, గర్భిణీలకు ప్రభుత్వం ఆరోగ్యవంతంగా వుండేందుకు అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత-నర్సయ్య సూచించింది. శుక్రవారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని 3 వ అంగన్ వాడికేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ నియమించింది. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, తల్లి బిడ్డల ఆరోగ్యమే ప్రధానంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరింది. నిరంతరం కమిటీ సమావేశాలు ఏర్పాటు చేస్తూ పిల్లల ఎదుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి,ఏఎన్ఎం, ఆశ వర్కర్,గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లు, విఓఏ లు, గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గోనగా. చైర్ పర్సన్ గా సర్పంచ్ వసంత నర్సయ్య, సభ్యులుగా పసుల మల్లవ్వ, సోని, మధుమతి, సురరేఖ, ఎర్ర భవాని,పసుల లావణ్య, రజిత, కరికే సత్య, పసుల కావ్య, మాసం సునీత దేవి లు ఎన్నికయ్యారు.

## క్వింటాల్ బియ్యం వితరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధమైన వనరాశి శ్రీనివాస్ కుటుంబానికి తంగళ్ళపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, కాంగ్రెస్ నాయకులు బొడ్డు పర్ష రాములు, ఎగుర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హరిత సేనలో మొక్క నాటిన.. నూతన వధూవరులు

**- జంగం రాజు తేజస్విని**

**సూర్య బోయినపల్లి..**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని వేములవాడ పద్మా వతి పంక్షన్ లో పెళ్లి పురస్కరిం చుకొని మొక్క నాటిన నూతన వధూవరులు జంగం రాజు తేజ స్విని . మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా వేములవాడ హాలులో వివాహం తదనంతరం మొక్క నాటిన నాటిన తడగొండ మాజీ సర్పంచ్ అన్న కుమార్తె చిందం తిరుపతి రమ పెద్ద కుమార్తె తేజస్విని రాజు. సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెళ్లి పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి, వారి కుటుంబ సభ్యులు , గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం కోసం డాక్టర్ మహేష్ రెడ్డి కృషి

**-పారాక్వాట్ నిషేధంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ**

**సూర్య వేములవాడ**



ప్రాణాంతకమైన 'పారాక్వాట్ డైక్లోరైడ్' గడ్డి మందును పూర్తిగా నిషేధించడమే లక్ష్యంగా డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి తన పోరాటాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో భాగంగా శుక్రవారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మహేష్ రెడ్డి స్వయంగా కలిసి చర్చించారు. రైతు గట్టుపై ఉండే ఈ గడ్డి మందు మానవ ప్రాణాలకు పెనుశాపంగా మారిందని మహేష్ రెడ్డి ఎమ్మెల్యేకి వివరించారు. చిన్న మొత్తంలో శరీరంలోకి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యమని, దీనికి విరుగుడు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్న బలవన్మరణాల్లో ఈ విషపూరిత ద్రావణం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. డాక్టర్ మహేష్ రెడ్డి సమాజ హితం కోసం, వేలాది మంది ప్రాణాలను కాపాడడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పారాక్వాట్ నిషేధం దిశగా తగిన చర్యలు తీసుకుంటామని, దీనికి తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

## నూతన వార్డు సభ్యులకు శిక్షణ

**- ఎంపీడీవో భీమ జయ శిల**

**సూర్య బోయినపల్లి**

మండలంలో ఇటీవల జరిగిన రెండవ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డ్ సభ్యులకు శిక్షణా కార్యక్రమం మొదటి విడతగా 23-02-2026 నుండి 27-02-2026 వరకు ఐదు రోజులు , రెండవ విడుతగా 04-03-2026 నుండి 08-03-2026 వరకు ఐదు రోజులు బోయినపల్లి మండలం కొదురుపాక రైతు వేదికలో నిర్వహించబడుతుంది. నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్క వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమానికి హాజరు కాగలరని ఎంపీడీవో భీమ జయశిల తెలిపారు.

## రైతులకు పకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ కపిల్ల శంకర్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం రోజున జరిగిన సదస్సు లో చందుర్తి వ్యవసాయ శాఖ సమక్షంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ సంస్థ వారు పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన అలాగే దిశ నిర్దేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా చందుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయం పైన దృష్టి సాధించాలని రసాయనాలను తగ్గించి సహజంగా ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ఆవు పేడ, ఆవు మూత్రం వంటి సహజ ఎరువులను వాడుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, కృషి సఖీలు, అనూష, గంగాజల సేంద్రియ ఆదర్శ రైతు సూత్రం కరుణాకర్ రైతులు పాల్గొన్నారు.

# హెపటైటిస్ బి టీకా వ్యాక్సిన్ ను వైద్య సిబ్బంది వేసుకోవాలి

**- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజగోపాల్ రావు - రేకొండ వైద్య శిబిరానికి అనూహ్యస్పందన**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలోని శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి హైపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు హెపటైటిస్ టీకా వ్యాక్సిన్ ను వైద్య సిబ్బంది తప్పకుండా వేయించుకోవాలని డిప్యూటీ డాక్టర్ బి రాజగోపాల్ రావు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ రావు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకమని, హైపర్ టైటిస్ బి టీకా సంక్రమణ వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు ఈ టీకాలను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. పాఠశాలల పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చిగురుమామిడి మండలంలోని జడ్పిహెచ్ఎస్,కేజీబీవీ పాఠశాలల ను సందర్శించి దంత శిబిరాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించి అవసరమైన చికిత్సలు అందించారు. రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ పమేలా సత్పతి సూచనల మేరకు మండలంలోని రేకొండ సబ్ సెంటర్ లో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు ను డిప్యూటీ డిహెచ్ఎంఓ రాజగోపాల్ రావు సందర్శించి గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ వైద్య నిపుణుల ద్వారా నాణ్యమైన సేవలు అందించినట్లు పేర్కొన్నారు. 257మందికి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్,మండల వైద్యాధికారి సందీప్ రెడ్డి,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్,వార్డు సభ్యురాలు మ్యాకల ఈశ్వరవ్వ, ఏఎన్ఎం ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలి

**- పెద్దలింగాపూర్ సర్పంచి గన్నేరం వసంత**

**సూర్య ఇల్లంతకుంట.**

చిన్నారులకు, గర్భిణీలకు ప్రభుత్వం ఆరోగ్యవంతంగా వుండేందుకు అందిస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా అందించాలని పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత-నర్సయ్య సూచించింది. శుక్రవారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని 3 వ అంగన్ వాడికేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ నియమించింది. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పిల్లలకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని, తల్లి బిడ్డల ఆరోగ్యమే ప్రధానంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరింది. నిరంతరం కమిటీ సమావేశాలు ఏర్పాటు చేస్తూ పిల్లల ఎదుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి,ఏఎన్ఎం, ఆశ వర్కర్,గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లు, విఓఏ లు, గర్భిణీ స్త్రీలు తల్లులు పాల్గొనగా. చైర్ పర్సన్ గా సర్పంచ్ వసంత నర్సయ్య, సభ్యులుగా పసుల మల్లవ్వ, సోని, మధుమతి, సురేఖ, ఎర్ర భవాని,పసుల లావణ్య, రజిత, కరికే సత్య, పసుల కావ్య, మాసం సునీత దేవి లు ఎన్నికయ్యారు.

## క్వింటాల్ బియ్యం వితరణ

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధమైన వనరాశి శ్రీనివాస్ కుటుంబానికి తంగళ్ళపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, కాంగ్రెస్ నాయకులు బొద్దు పర్శ రాములు, ఎగుర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీడర్ ఛానల్ కాలువలను పరిశీలించిన ఏపీడీ

**సూర్య తంగళ్లపల్లి**

మండలంలోని మండేపల్లి గ్రామంలో ఫీడర్ ఛానల్ కాలువల పుడికతీత పను లను, సామూహిక మరుగు దొడ్ల నిర్మాణాలను ఏపీడీ నరసింహులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలువ లు కబ్జాలకు గురికాకుండా ప్రతి ఒక్క కాలువ పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని ఉన్న కాలువలను ఉపయోగం లోకి తీసుకురావడం వలన చెరువులోని నీరు కాలువల ద్వారా రైతులకు అందుబాటులోకి నీటి సదుపాయం ఉంటుందని తెలిపారు. గ్రామంలోని ఉపాధి హామీ పనులు చేపట్టడానికి పనులను గుర్తించాలన్నారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న సామూహిక మరుగుదొడ్లను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గధగోని సాగర్, ఉపసర్పంచ్ యాస సందీప్, జడల ఆనంద్, సింగం శశి, కదారి రాం రెడ్డి, ధర్మారెడ్డి ప్రశాంత్, బాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ముదం ప్రశాంత్, టెక్నికల్ అసిస్టెంట్ రాజ నర్సు, సుప్పు, ఫీల్డ్అసిస్టెంట్ దేవయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## క్వింటాల్ బియ్యం వితరణ

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం ఫ్రిడ్జ్ పేలి ఇల్లు దగ్ధమైన వనరాశి శ్రీనివాస్ కుటుంబానికి తంగళ్ళపల్లి మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తిరుపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు.

## హరిత సేనలో మొక్క నాటిన.. నూతన వధూవరులు

**- జంగం రాజు తేజస్విని**

**సూర్య బోయినపల్లి.**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని వేములవాడ పద్మా వతి పంక్షన్ లో పెళ్లి పురస్కరిం చుకొని మొక్క నాటిన నూతన వధూవరులు జంగం రాజు తేజ స్విని . మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా వేములవాడ హాలులో వివాహం తదనంతరం మొక్క నాటిన నాటిన తడగొండ మాజీ సర్పంచ్ అన్న కుమార్తె చిందం తిరుపతి రమ పెద్ద కుమార్తె తేజస్విని రాజు. సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెళ్లి పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి, వారి కుటుంబ సభ్యులు , గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజం కోసం డాక్టర్ మహేష్ రెడ్డి కృషి

**-పారాక్వాట్ నిషేధంకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హామీ**

**సూర్య వేములవాడ**

ప్రాణాంతకమైన 'పారాక్వాట్ డైక్లోరైడ్' గడ్డి మందును పూర్తిగా నిషేధించడమే లక్ష్యం గా డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి తన పోరాటాన్ని ముమ్మరం చేశారు. ఈ క్రమంలో భాగం గా శుక్రవారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మహేష్ రెడ్డి స్వయంగా కలిసి చర్చించారు. రైతు గట్లపై ఉండే ఈ గడ్డి మందు మానవ ప్రాణాలకు పెను శాపంగా మారిందని మహేష్ రెడ్డి ఎమ్మెల్యేకి వివరించారు. చిన్న మొత్తంలో శరీరంలోకి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యమని, దీనికి విరుగుడు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా జరుగు తున్న బలవన్మరణాల్లో ఈ విషపూరిత ద్రావణం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. డాక్టర్ మహేష్ రెడ్డి సమాజ హితం కోసం, వేలాది మంది ప్రాణాలను కాపాడడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పారాక్వాట్ నిషేధం దిశగా తగిన చర్యలు తీసుకుంటామని, దీనికి తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

## సమాన హక్కులు, అవకాశాలతోనే సామాజిక న్యాయం

**-లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సిద్ధిస్తుందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది ఆడెపు వేణు స్పష్టం చేశారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తంగళ్లపల్లి మండల ంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల(మహిళా)లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పి.నీరజ ఆదేశాలు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి.లక్ష్మణాచారి సమన్వయంతో జరిగిన ఈ సదస్సులో వేణు మాట్లాడుతూ, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాలకు న్యాయ సహాయంతో పాటు విద్యా, ఉపాధి అవకాశాలు అందేలా చూడాలన్నారు. సామాజిక న్యాయం కేవలం చట్టాలకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ప్రతిఫలించాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన**

**- సర్పంచ్ మల్లుగారి పద్మ -నర్సయ్య గౌడ్**

**సూర్య గంభీరావుపేట**





అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ- నర్సయ్య గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని గాంధీ స్కూల్ వద్ద గల అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య లక్ష్మి సంఘ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ వనిత, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు ఎగదండి స్వామి, దేవసాని కృష్ణ, రెడ్డి మల్ల రాజనర్స్, గ్యార దేవరాజ్,పిట్ల శ్రీమతి, అక్కపల్లి శిరీష ,అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల శివారులో వ్యక్తి మృతదేహం లభ్యం

**- కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు**

**సూర్య కోరుట్ల**



పట్టణ శివారులోని డి-40 కెనాల్ సమీప వ్యవసాయ బావిలో ఒక వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన గుండంపల్లి శంకర్ (42), తండ్రి గంగరాజు, ఫిబ్రవరి 13, 2026న ఉదయం సుమారు 6 గంటల సమయంలో మెట్పల్లిలోని తన అత్తగారి ఇంటి నుంచి కట్లకుంటకు వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు తెలిపి బయటకు వెళ్లినట్లు సమాచారం. అయితే ఆయన గ్రామానికి చేరుకోకపోవడంతో బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. గత రాత్రి కోరుట్ల పట్టణ శివారులోని డి--40 కెనాల్ సమీపంలో ఉన్న ఒక వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చారు. ఈరోజు అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతుడు గుండంపల్లి శంకర్ అని గుర్తించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

## ఊదరి శ్యామ్ మృతి బాధాకరం...

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య సెంటినరీ కాలనీ**



బీఆర్ఎస్ కార్యకర్త ఊదరి శ్యామ్ మృతి బాధాకరమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి శ్యామ్ మృతి చెందగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఊదరి శ్యామ్ అంతిమ యాత్ర లో పాల్గొని పాడె మోసి అశ్రు నివాళులు అర్పించారు. ఊదరి శ్యామ్ లాంటి కార్యకర్తను కోల్పోవడం బాధగా ఉందని, ఆయన కుటుంబ సభ్యుల కు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కలవేన రమేష్ తల్లి రాయ మల్లమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మొగిలి పెద్ద రాజయ్య దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.